Regd No. M. 1118,

వెల 2 అణాలు.

ఆంధ్రపత్రిక

Founder : K NAGESWARA ROW — 316927 — SUNDAY EDITION

Vol, 34, ANDHRA PATRIKA, MADRAS. 28th SEPTEMBER 1947. No. 153


భారత సమాఖ్యలో చేరడానికి హైదరాబాద్ సంస్థాన నిరాకరణ

పాకిస్థాన్ ప్రభుత్వం తన తప్పు గ్రహించకపోతే, -

ఇండియా యుద్ధానికి దిగవలసి వస్తుందని గాంధీజీ హెచ్చరిక

న్యూఢిల్లీ, సెప్టెంబరు 26: "యుద్ధమునకు నేను విముఖుడను. ఐనప్పటికీ పాకిస్థాన్ నుండి న్యాయము పొందుమార్గము మరేదియు లేనియెడల, ఋజువైన తన తప్పిదమును గమనించుటకు పాకిస్థాన్ పట్టుదలతో నిరాకరించి దానిని తక్కువచేసి చెప్పుకొనుచుండినను ఇండియా యూనియన్ ప్రభుత్వము పాకిస్థాన్‌పై యుద్ధము ప్రకటింపవలసియుండును" అని నేటిసాయంకాలము ప్రార్థనానంతరోపన్యాసములో మహాత్ముడు చెప్పెను.

ప్రార్థనలు ప్రారంభంకాక పూర్వము గాంధిమహాత్ముడు మామూలు మాదిరిగా ప్రార్థనను గావించుట కెవ్వరికైనను ఆక్షేపణకలదా యని యడిగెను. ఖొరాను నుండి పఠించుట మానివేయవలెనని ఒక యువకుడు చెప్పెను. "నేనట్లు చేయగోరను. ప్రార్థనలను పూర్తిగా వదలివేయుగోరెదను" అని మహాత్ముడనెను. ప్రార్థనలు వదలివేయుట కిష్టములేదు, మొదటినుంచి చివరవరకు ప్రార్థనలు జరుగుట తమ అభిమతమని సభికులు చెప్పిరి. అంతట ఆక్షేపణ గావించిన యతడు మౌనముద్ర వహించెను. ప్రార్థనానంతరము మహాత్ముడుపన్యసించుచు యిట్లు చెప్పెను: "కొంతమంది సిక్కు మిత్రులు బాబా కరక్ సింగుగారి అనుచరులు నావద్ద కువచ్చిరి. ప్రస్తుత హింసాకాండ సిక్కు ...



(2వ పేజీ చూడుడు)

ఉద్యమాన్ని సర్వతోముఖంగా విజృంభించడానికి కార్యకారిణీసంఘ నిర్ణయం

కేంద్రప్రభుత్వంతో జరిగిన ఉత్తరప్రత్యుత్తరాల సత్వరలో ప్రకటించే సూచన

(స్వకీయ విలేఖరి)

బెజవాడ, సెప్టెంబరు 27: నిజాం సంస్థానం భారత సమాఖ్యలో చేరజాలదని నిజాం ప్రభుత్వ ప్రతినిధులు భారత ప్రభుత్వ సంస్థానాల శాఖవారికి తెలియచేసినట్లు రూఢిగా తెలియవచ్చింది.

భారత ప్రభుత్వంతో సంప్రతించేందుకు వెళ్ళిన నిజాం ప్రతినిధులు హైదరాబాద్ తిరిగి వచ్చేశారు. ఉభయ ప్రభుత్వాలకూ జరిగిన ఉత్తరప్రత్యుత్తరాలు త్వరలో ప్రచురింపబడుతాయని తెలుస్తున్నది. నిజాం ప్రభువు భారత ప్రభుత్వ సంస్థానాలశాఖకు వ్రాసిన

2వ పేజీ చూడుడు

గాంధీజీ అస్వస్థత

రెండు రోజులనుంచీ ఇన్‌ఫ్లూయెంజా జ్వరమే తగులుతున్నది

న్యూఢిల్లీ, సెప్టెంబరు 26: రెండు రోజులనుండి గాంధిమహాత్మునికి ఇన్‌ఫ్లూయెంజా జ్వరము తగులుచున్నది.

మహాత్ముని స్వకీయ వైద్యులగు డా॥ దిన్‌షామెహతాగారు మహాత్ముని ఆరోగ్య విషయమై ఈ క్రిందిప్రకటన గావించిరి.

ఆస్ట్రేలియాకు డా॥ రాజేంద్రప్రసాద్ ప్రయాణం

న్యూఢిల్లీ, సెప్టెంబరు 26: భారత ప్రభుత్వ ఆహారశాఖమంత్రి డా॥ రాజేంద్రప్రసాద్‌గారు రెండు నెలలలో ఆస్ట్రేలియా వెళ్లి, ఆ దేశమునుండి ఆహారధాన్యాలు కొనే విషయమై ఒడంబడికకు సంప్రదింపులు జరుపుతారు. పంజాబ్ అల్ల ...

దేశ ఆహారస్థితిపై రాజెన్‌బాబు ప్రకటన

—5 వ పేజీ

కల్లోలం కల దేశం ఆహార పరిస్థితి చాల విషమించి పోయింది. ఆస్ట్రేలియా నుండి కొంటున్న గోధుమలకు భారత ప్రభుత్వ ... దొరకవచ్చును. ఆస్ట్రేలియాకు చాలట్లు యిక్కడ లేదు. కాబట్టి ఆస్ట్రేలియా నుండి ఆహారధాన్యాలు ఎక్కువగా కొనాలని భారత ప్రభుత్వం ఉద్దేశిస్తున్నది.

గాంధీజీతో గోష్ఠి

సురవర్దీ చర్చ

"పాలస్తీనానుంచి నిష్క్రమణకు బ్రిటిష్‌ప్రభుత్వంనిర్ణయించుకున్నది"

ఐక్యరాజ్యసమితి ప్రత్యేకసంఘసభలో వలసశాఖమంత్రి క్రీచ్ జోన్స్ ప్రకటన

లేక్‌సక్సెస్, సెప్టెంబరు 26: "పాలస్తీనా సమస్య పరిష్కారం కాకపోయినప్పటికీ, పాలస్తీనానుండి బ్రిటిష్ సైన్యాలను, పరిపాలనాధికారులను ఉపసంహరించుకొనేందుకు బ్రిటిష్ ప్రభుత్వం నిర్ణయించింది" అని బ్రిటిష్ వలస శాఖమంత్రి క్రీచ్ జోన్స్ ఐక్యరాజ్యసమితి పాలస్తీనా సంఘానికి నివేదించారు.

స్వాతంత్ర్య ప్రదానం

ఆరబ్ ప్రతిపాదన

శరణార్థుల రైలుబండ్లకు రక్షణ సదుపాయాలు

సర్దార్ పటేల్ విజ్ఞప్తి: సంస్థానాధీశుల సహకారం

న్యూఢిల్లీ, సెప్టెంబరు 26: కాందిశీకులను తీసుకువెడుతున్న రైలుబండ్లను సంస్థానాలగుండా సురక్షితంగా పోనివ్వటం, సంస్థానాలలోని ముస్లిం కాందిశీకులను ఖాళీచేయించి, ముస్లిమేతర కాందిశీకులకు పునరావాస సంకల్పించటం మొదలైన విషయాలనుగురించి ఆలోచించటానికి ఏర్పాటుచేయబడిన తూర్పు పంజాబ్ సంస్థానాల సభలో, భారత ప్రభుత్వ సంస్థానశాఖమంత్రి సర్దార్ వల్లభాయిపటేల్ ఉపన్యసిస్తూ, కాందిశీకులను వెంటనే ఖాళీచేయించి, ఇతరులకు ఆవాసం ఏర్పరచవలసిన అవసరము, తొందర, ప్రాముఖ్యతలనుగురించి నొక్కివక్కాణించారు.

మన సాధనసంపత్తినంతనూ, సర్వవిధముల ఉపయోగించి, కాందిశీకులను వెంటనే ఖాళీ చేయించటం అత్యవసరమైనపని.

17 లక్షల కాందిశీకులు

ఇండియాకు చేరినవారి సంఖ్య: కేంద్రప్రభుత్వపు ఏర్పాట్లు

న్యూఢిల్లీ, సెప్టెంబరు 26: ఈ సంవత్సరము ఆగస్టు 17వ తేదినుంచి సెప్టెంబరు 15వ తేదివరకున్నూ పశ్చిమ పంజాబు నుంచి ముస్లిమేతర కాందిశీకులు 17 లక్షలకు పయిగా ఇండియా రాజ్యములోకి వచ్చి చేరిపోయినారు. వీరిలో కొంతమంది విమానాలలోనూ కొంతమంది రైలుబండ్లలోనూ పెద్ద పెద్ద సమూహాలు మిలటరీ ...

కాందిశీకులను మోటార్లు రవాణా చేసినవి. కాందిశీకుల సమూహాలు చాలా గొప్పది సెప్టెంబరు 11వ తేదిన సాగింది. గోండ్రా, సుమంటరి, జరకవాలా మొదలయిన ప్రాంతాలనుంచి కాందిశీకులు బయలుదేరినారు. ఈ కాందిశీకులు బళ్లోకి

2వ పేజీ చూడుడు

చీరాల యందు మా ఆంధ్ర దైనిక, సచిత్ర వార, భారతి మాస పత్రికలు వారిస్వంత బాధ్యతపై విక్రయించుటకు శ్రీ గుగ్గిలం సత్యనారాయణగారిస్థానే శ్రీ కె. వై యల్. నరసింహారావుగారిని మా న్యూస్ వెండరుగా 27-9-47 నుండి నియమించడమైనది. మేనేజరు, ఆంధ్రపత్రిక.

ఆంధ్రపత్రిక

సర్వజిత్ సం॥ భాద్ర॥ శు॥ త్రయో॥
ఆదివారము

ఇండియాలోని "ముస్లిములు"

పాకిస్థాన్ కనుక తనతప్పును దిద్దుకొనని పక్షములో ఇండియా ప్రభుత్వము యుద్ధమునకు దిగక తప్పదని గాంధిజీ మొన్న ప్రార్థనోపన్యాసములో చెప్పియుండెను. కాని యుద్ధము అనునది అంత తేలిక కాదని, అది కనుక సంభవించిన హిందువులు పాకిస్థాన్‌లోను, ముస్లిములు ఇండియాలోను పంచమాంగదళముగా ఉండకూడదని, వారి, వారికి ఇష్టమైన దేశములకు తరలిపోవలెనని సూచించిరి.

ఉభయ ప్రభుత్వములు ఇంతవరకు యుద్ధ మనుమాటను ఉచ్చరింపలేదు. అంతేకాక పరస్పర విరుద్ధభావ మనునది వినాశకరమని ప్రకటించిరి. అయినప్పటికీ, అనధికారరీత్యా ఉభయ ప్రభుత్వములకు కాకపోయినప్పటికి ప్రజలకు మాత్రము యుద్ధము జరుగుచున్నదను భావము పరిస్థితులు కల్పించేయుచున్నవి. పంచమాంగ దళములుగ వ్యవహరించక పోయిననూ, హిందువులు పాకిస్థాను వీడవలసి వచ్చినది. ముస్లిములు ఇండియాను వదలిపోవలసి వచ్చినది. ఇది ఉభయ పంజాబులందు ఎక్కువ తీవ్రముగ సాగినది. కాబట్టి యుద్ధమనునది లేకపోయినను ఈ సమస్యను ఎదుర్కొనవలసి యున్నది.

పాకిస్థాన్ రెండు జాతుల సిద్ధాంతముమీద నిర్మింప బడినది. ఆ ఉద్యమము కేవలము పేను విసిపోయిన ప్రాంతములకు అంటిపెట్టుకొని యుండిన, వేరు విషయము. కాని, ఇండియాలోనున్న ముస్లిములుకూడ, దానికి ఊతము నిచ్చిరి. అసలు నిజమునకు వీరి ప్రచారమే ఎక్కువ తీవ్రముగ నుండెను. ముస్లిమ్ లీగుకు ఎక్కడివారైననూ దేశవిభజనకు ప్రాతికూల్యతనే వెల్లడించిరి. ఇప్పుడు దేశవిభజన జరిగిన అనంతరము కూడ రెండుజాతుల సమస్య ఏరి పాట్లకారకమగా ఉన్నది.

పాకిస్థానునుండి వెడలిపోయిన హిందువులసంఖ్య, ఇండియానుండి విడలిన ముస్లిములసంఖ్యకన్న ఎక్కువ. తూర్పు పంజాబునుండి పశ్చిమ పంజాబుకు తరలిపోయిన ముస్లిములసంఖ్య ఎక్కువ యుండవచ్చును గాని, ఇండియానుండి వెడలిన ముస్లిములసంఖ్య తక్కువగా ఉండవచ్చును. పశ్చిమ పంజాబు నుండి హిందువులు పంజాబుకు వెడలిపోయినముస్లిములసంఖ్య బొహుళ్యమైనది. అక్కడక్కడ కొద్దిమంది ముస్లిమేతరులు న్నప్పటికి పాకిస్థానుకు బాధా ప్ర ఎంచుచున్నను. పరాయి రాజ్యము పట్ల భక్తివిశ్వాసములు కల జనాభా వారి కుండరాదని యుండెను. ప్రభుత్వముగా సాధించని ముస్లిము రాజ్యమును ఏర్పాటుగా సాధింపబడినది. ఒక తూర్పు బెంగాలు నందు తప్ప పరాయి ప్రజలను వారు పాకిస్థానందు గణుతించ వలసినవారు కారు.

కాబట్టి ఇండియాలోనే అల్ప సంఖ్యాకులైన, పరరాజ్య ప్రజలైన (ముస్లిములు) ఉండగలరు. ఇది ఇండియాకు ఒక విచిత్ర సమస్యను సృష్టించగలదు. యుద్ధము వచ్చినది లేకపోయిననూ, వారికి ఇండియా రాజ్యముపట్లనుండే వైఖరి విస్పష్టము కావలసియున్నది. తన జాతీయ దృక్పథమును పురస్కరించుకొని ఇండియా వారిని తన జాతీయులుగనే ఎంచగలదు. పాకిస్థానులో ముస్లిమేతరులకు జరిగిన హింసనుమాచికూడ భారత ప్రభుత్వము తన అధినివేశములో ముస్లిములమెడ నిష్పాక్షికముగ నిష్పక్షముగ వ్యవహరించుటే అందుకు నిదర్శనము. నూతన భారత రాజ్యాంగము, మొన్న కాంగ్రెస్ కార్యవర్గము చేసిన తీర్మానములు కూడ అందుకు నిదర్శనములు. అయితే భారతదేశములోని ముస్లిములమెడ పాకిస్థాన్ వైఖరి ఏటు లుండునో చూడవలసి యున్నది. వారిని తన జాతీయులుగ ఎంచునో లేక అన్యులుగ ఎంచునో చూడవలసి యున్నది. అదే విధముగ ఇండియాలోని ముస్లిములు, ఇండియాను తమరాజ్యముగ ఎంచుదురో లేక పాకిస్థానుపట్ల భక్తివిశ్వాసములను కలిగియుందురో తేలవలసియున్నది. పైన చెప్పినట్లు విభజన ఉద్యమము, విభజన అయిన ప్రాంతప్రజకు అంటిపెట్టుకొని యుండిన అది వేరువిషయము. అలాకాక, అన్ని ప్రాంతములందలి ముస్లిములు దానికి తోడ్పడిరి. అందువల్ల భారతదేశములోని ముస్లిములు రెండుజాతుల సిద్ధాంతమును, విస్మరించి, పాకిస్థాను పరరాజ్యమనే ఎంచి ప్రకటించవలెను. అలాకాని వారికి కనుక పాకిస్థాను యెడల భక్తిశ్రద్ధలున్న అక్కడికి పోవచ్చును. అంతేకాని ఉనికి ఇక్కడ, అభిరుచి అక్కడ అనుటకూడదు. పాకిస్థాన్ నిర్మాణమును బలపరచుటలో తప్పుచేసితిమని, రెండుజాతుల సిద్ధాంతమును మరచిపోవలెనని ఒరిస్సా లీగు నాయకుడు ప్రకటించుట మాలముగ ఆయన ప్రస్తుతమన స్థితిని గ్రహించెనని చెప్పవచ్చును. సెంట్రల్ ప్రావిన్సు ముస్లిమ్ లీగు నాయకులుకూడ భారత యూనియనుపట్ల భక్తివిశ్వాసములను కలిగియుందుమని ప్రకటించెను. ఇది సంతృప్తికరమైన సంగతులైనప్పటికీ, అంతటితో గాక, తమకు పాకిస్థానుతో సంబంధము లేదని ప్రకటించవలసి యున్నది. మత రీత్యా తమకు పాకిస్థాన్‌తో ఏట్టి ప్రసక్తి లేదని చెప్పినగాని, వారి పాకిస్థాన్ అన్నిముఖములగాను స్వజనాభిగారు ఎంచుట మానవేను. అది జరిగినగాని పరిస్థితి చక్కబడదు. రెండు జాతుల సిద్ధాంతము ఆగస్టు 15 తో అంతరించిపోయినదని ముస్లిము లీగు ప్రముఖులు కొందరనిరి గాని, పాకిస్థాన్ ప్రభుత్వవైఖరి అందుకు దర్శనముగా లేదు. ఇండియాలోని ముస్లిములు ఇండియాపజలేగాని, తమకు సంబంధములేదని ప్రకటించి, తమ రాజ్యములోని హిం లుగనూ చూపుటను ప్రకటించవలెను ఆచరణలో నిరూపించిన గాని ప్రయోజనములేదు. అది జరుగనంతవరకు ఉభయప్రభుత్వముల ప్రధానుల సామరస్య ప్రకటనలు ఫలించవు. భారత ప్రభుత్వము ముస్లిములపట్ల కనబరచిన శ్రద్ధలో శతాంశము కూడ పాకిస్థాన్ ప్రభుత్వము ముస్లిమేతరులయెడ కార్యరూపమున ఎటులున్నప్పటికీ చివరకు మాట రీత్యాకూడ చూపలేదు. కాబట్టి పాకిస్థాన్ ప్రభుత్వము, ఇండియాలోని ముస్లిములు రెండుజాతుల సిద్ధాంతమును విసర్జించనంత కాలము ఉభయరాజ్యముల సంఘర్షణ అనునది లేకపోయినను ముస్లిములను శంకించవలసి వచ్చును.

గాంధిజీ హెచ్చరిక

[1వ పేజీ తరువాయి]

పరు నూరాల పెల్లైను. నేను అందరికేనును ప్రజ యాన్నిను. అందు శ్రేయోభిలాషిని. ఎవ్వరికైనను హాని చేయవలెనని యెన్నడు అనుకొనలేదు. నేను నిష్పక్షపాతిని. యుద్ధమును విరోధింతును. నా ప్రాణమును ప్రజల హక్కులకై ధారపోయుదును. పాకిస్థానమునుండి తరిమి వేయబడిన ప్రతిహిందువును, ప్రతిసిక్కును గౌరవప్రదముగ తమయింటికి మరలి వచ్చునట్లు చేయ వలెను.

పండిత రామానుజాబ్ గారును ఢిల్లీయందు...

కఠిన హెచ్చరిక

యుద్ధమునకు నేను విముఖుడను. ... పాకిస్థాను చేయుచున్న అకృత్యముల గూర్చి ఇండియా ప్రభుత్వము హెచ్చరిక చేసి, న్యాయము లభించనిచో యుద్ధము తప్పదు ...

పాలస్తీనా

[1వ పేజీ తరువాయి]

త్వం ఏర్పడవలెనని వాదించుచున్నది. "పాలస్తీనా ఉద్యమ కార్యకర్తలకు" ... అని తెలుపుచు...

బద్రత ఏర్పాట్లు

ఏకాభిప్రాయంలేదు

బ్రిటిష్ వైఖరి

భవిష్యత్తు

నిజాము విన్నపము

[1వ పేజీ తరువాయి]

ఆఖరి ప్రయత్నంలో, నిజాంవంటి ప్రధాన సంస్థానానికి భారత ప్రభుత్వ సంస్థానాల శాఖవారు సూచించిన అవమానకరమైన షరతుల పట్ల నిరసన తెలిపినట్లు తెలుస్తున్నది.

ఆంధ్ర కాంగ్రెస్ సంఘ సమావేశం

అనుమానించబడిన అరెస్టులు

సెన్సారు విధానం: ప్రభుత్వవివరణ

పాకిస్థాన్ సంస్థానాల విలీనం

[1వ పేజీ తరువాయి]

సంస్థాన కాంగ్రెసు కార్యవర్గ సంఘం ...

ముస్లిమ్ వర్కర్లపై నిషేధపు ఉత్తర్వు

మద్రాసు ఆపీసులపై నిషేధం

పటేల్ నిర్ణయం

1వ పేజీ తరువాయి

17 లక్షల కాందిశీకులు

1వ పేజీ తరువాయి

జునాఘడ్

గుజరాత్ సంస్థాన ప్రతినిధుల తీర్మానం

బొంబాయి, సెప్టెంబరు 26. ...

అరబ్ రాజ్యాల ఐక్యతను భగ్నం చేయడానికి అగ్రరాజ్యాల ఎత్తులు

తృతీయ సంగ్రామానికి అమెరికా సన్నాహాలు

బ్రిటిష్ విదేశాంగ మంత్రి ఎర్నెస్ట్ బెవిన్

ఇటు యూదులకు గాని, అటు అరబ్బులకుగాని అంగీకృతం కానటువంటి విధానాన్ని ఐక్యరాజ్య సమితి సూచించే వరకూ బ్రిటన్ అవిధానాన్ని అమలు చేయలేదు. పాయుధబలసహాయంతో బలవంతంగా ఒక విధానాన్ని పాలస్తీనాలో అమలుపరచడానికి బ్రిటన్ సమ్మతించదు. అని బ్రిటన్ వలస శాఖా కార్యదర్శి క్రీచ్ జోన్స్ ఐక్య రాజ్యసమితి పాలస్తీనా ఉపసంఘ సమావేశంలో తన ప్రభుత్వ వైఖరిని వివరించినాడు. పాలస్తీనా విషయమై సమాధానం కుదరని పక్షంలో పాలస్తీనాలోని తమ సేనలను, తమ పరిపాలనను ఉపసంహరించుకోవడానికి బ్రిటిష్ ప్రభుత్వంవారు నిశ్చయం చేసుకొన్నారని క్రీచ్ జోన్స్ వెల్లడించినాడు.

గత వారం బ్రిటిషు మంత్రివర్గం సమావేశమై ఐక్యరాజ్యసమితి ఉపసంఘ నివేదికను సాకల్యంగా చర్చించినది. సాధ్యమైనంత, వీలైనంత త్వరలో పాలస్తీనా ప్రాంతాన్ని [illegible] [illegible] [illegible] [illegible] [illegible] పాలస్తీనాను యూదు, అరబు రాజ్యాలుగా విభజించి [illegible] స్వతంత్ర రాజ్యంగా చేయడానికి బ్రిటిష్ ప్రభుత్వం సంకల్పించింది. ఐక్యరాజ్య సమితి సిఫార్సులు ఇందుకు అనుగుణంగానే ఉన్నవి. ఈ సమస్యా పరిష్కారానికి లోగడ బ్రిటిషు ప్రభుత్వము లండనులో త్రిపక్ష సమావేశము జరిపినది. యూదులు ఆ సమావేశాన్ని బహిష్కరించినారు. అందువలన ఆ సమావేశము నిరుపయోగమైపోయినది. ఇప్పుడే బ్రిటిషు విదేశాంగ మంత్రి బెవిన్ పాలస్తీనా విభజన తప్పదని స్పష్టం చేసినాడు.

ఈ విభజన కొంతవరకు యూదులకు సమ్మతం కావచ్చు. కాని అరబ్ రాజ్యాలవారు మాత్రం పాలస్తీనా స్వతంత్ర అరబ్ రాజ్యంగానే ఉండాలంటున్నారు. విభజనను ప్రతిఘటించడానికి సర్వశక్తులను సమీకరించుచున్నారు. అవసరమైతే యుద్ధానికైనా సిద్ధమేనంటున్నారు.

పాలస్తీనా చూచేందుకు చాలా చిన్న రాజ్యంగానే కన్పిస్తుంది. కాని భౌగోళికంగా ఛలే కీలకస్థానంలో ఉంది. బ్రిటన్ వ్యాపారం నిరాఘాటంగా సాగాలంటే పాలస్తీనా స్థాయిక క్షేమం రాకూడదు. అక్కడ బ్రిటిషు ఆధిపత్యం తొలగిపోరాదు. అంతేగాక మధ్య ప్రాచ్య రాజకీయ వ్యూహంలో పాలస్తీనాకు ప్రత్యేక ప్రాధాన్యం ఉన్నది. దూరప్రాచ్యానికి దగ్గరదారి ఏర్పడుతుంది. అరబ్ రాజ్యాల సమైక్యత సాధ్యంగాకుండా చేయవచ్చు. పైకి ఎక్కువలేని అరబ్ అభిమానాన్ని ప్రదర్శించినా బ్రిటన్ అమెరికాలులో లోపల ఐక్యఅరబ్ సమాఖ్య సాధ్యపడకుండా చేయడానికి ఎత్తులు వేస్తూనే ఉన్నవి. ట్రాన్స్ జోర్డాన్ రాజు ఎమిర్ అబ్దుల్లా వీరిచేతుల్లో కీలుబొమ్మగా ఉంటున్నాడు. అతనిని అరబ్ [illegible] సంపాదించి, అరబ్ రాజ్యాలలో కలతలు రేపుచున్నారు.

* * *

ఇదేవిధంగా ఈజిప్టు సుడాన్ల కలయిక

ఐక్యరాజ్యసమితిలో భారత ప్రభుత్వ ఖాయపు ప్రతినిధిగా నియమితులైన డా॥ పి. పి. పిళ్లెగారు కార్యదర్శికి తమ పదోదాపత్రాలను అందచేస్తున్నప్పటి చిత్రం.

ప్రపంచ సమీక్ష

[మా ప్రత్యేక రాజకీయ విలేఖరి]

ను నివారిస్తున్నారు. ఐక్యరాజ్యసమితి కూడా ఈ సమస్యను పరిష్కరింపలేకపోయింది. పాలస్తీనాను విభజించివేయడంవల్లా, ఈజిప్టు సుడాన్ల కలయికను నివారించడంవల్లా మధ్యప్రాచ్యంలో బ్రిటన్, అమెరికాలు తమ ప్రాపకాన్నీ, ప్రాబల్యాన్నీ నిలబెట్టుకో కలుగుతారు. మూడోయుద్ధం తప్పనిసరి అయ్యేటట్లయితే ఈ స్థావరాలు బ్రిటన్‌కు చాలా అవసరం.

యుద్ధం తప్పదా? అనే ప్రశ్నకు ఎవ్వరూ ఘట్టిగా సమాధానం ఇవ్వలేకుండా ఉన్నారు. యుద్ధం తప్పదనే భావంతోనే అందరూ తయారవుతున్నారు. అమెరికా బ్రహ్మాండమైన ప్రయత్నం చేస్తున్నది. పశ్చిమార్థగోళంలో ఉన్న దేశాలు అన్నీ రియోడిజనీరోలో సమావేశమై ఒక రక్షణ ఒడంబడికను చేసుకొన్నవి. గ్రీన్లాండ్‌లో సైనిక స్థావరాన్ని ఏర్పాటు చేసుకొనేడానికి డెన్మార్కుతో సంప్రతింపులు జరుపుతూ ఉంది. ఒడంబడిక కుదరక పూర్వమే సేనలను అక్కడికి పంపింది. పసిఫిక్ అట్లాంటిక్ సముద్రాల్లో బలిష్ఠమైన సైనిక కేంద్రాలను ఏర్పాటు చేసుకొంటున్నది.

అమెరికా ఈవిధంగా సేనలను దేశదేశాలకూ పంపుతూ ఉంటే బ్రిటన్, తన సేనలన్నింటినీ ఇంటికి పిలిపించుకుంటోందేమా అనే సందేహం కల్గుతుంది. కాని బ్రిటన్ పూర్తిగా చితికిపోయింది ఏమాత్రం కోలుకోలేదు. అర్థబలం, అంగబలం రెండూ పూజ్యంగానే ఉన్నవి. కార్మికులకొరత తగ్గించుకోవడానికే బ్రిటన్ ఈ విధానాన్ని అనుసరించాల్సి వచ్చింది. మూడోయుద్ధం ప్రారంభం అయ్యేలోపుగా బ్రిటన్ కోలుకోలేకపోతే ఈ దఫా యుద్ధంతో అసలు నామరూపాలు లేకుండాపోతుంది. ఎవరు ఏంచేస్తున్నా తృతీయ ప్రపంచ సంగ్రామాన్ని మనస్సులో పెట్టుకునే.

* * *

ఈ మాసం ఫ్లషింగ్ మెడోస్‌లో జరుగుతూ ఉన్న ఐక్యరాజ్య సమితి సమావేశాల్లో అగ్రరాజ్య విభేదాలు మరింత ప్రస్ఫుటంగా కన్పించినవి. దాదాపు మాసంరోజులక్రితం అమెరికా సర్వసేనాని [illegible] అంతర్యుద్ధం తీవ్రతర మౌతున్నది.

జనరల్ ఐసెన్‌హోవర్

ఎమిర్ అబ్దుల్లా

జనరల్ ఐసెన్‌హోవర్ ప్రపంచం రెండు వర్గాలుగా విడిపోయిందనీ, అమెరికా ముందున్న ప్రమాదానికి ఇప్పట్నుంచే తయారు కావాలనీ హెచ్చరించినాడు. ఇప్పటి స్థితిగతులను చూస్తే అయ్యనజోస్యం చెప్పినాడా అనిపిస్తుంది. కాని అసలు రెండవ ప్రపంచసంగ్రామం పూర్తికాకపూర్వం నుంచే ఈ చీలికలు కన్పిస్తూవచ్చాయి. బ్రిటన్‌లో కన్సర్వేటివ్ పక్షమే తిరిగి అధికారంలోకి వచ్చి ఉంటే ఇప్పటి అనిర్ణయ, సందిగ్ధస్థితి ఆస్కారం లేకుండాపోయేది. 1948 లో అమెరికాలో ఏలాగైనా రిపబ్లికన్ ప్రభుత్వం రాతప్పదు. అక్కడ రిపబ్లికను ప్రభుత్వం, ఇక్కడ కన్సర్వేటివ్ ప్రభుత్వం ఉంటే యుద్ధం తప్పదు

రష్యా, అమెరికాలకు బొత్తుగా పడడంలేదు. ఆకారణంగా బ్రిటన్‌ను చేరదీయాలని రష్యాఇప్పుడు ప్రయత్నిస్తున్నది. ఈ పని ఇదివరకే చేసిఉంటే పరిస్థితులు ఇంత విషమించేవి కావేమో.

ఇప్పటికింకా ప్రధాన సమస్యలెన్నో అపరిష్కారంగా ఉన్నాయి. దక్షిణాఫ్రికాలోని భారతీయులసమస్య, నిర్యాతిఆఫ్రికా ధర్మకర్తృత్వం విషయంలో దక్షిణాఫ్రికా ఐక్యరాజ్యసమితి తీర్మానాన్ని గౌరవించలేదు. ఇండోనేషియా విషయంలో ప్రాన్సు తన ప్రతీపవిధానాన్ని వదలలేదు. ఇండోనేషియాలో రిపబ్లికను ప్రభుత్వానికీ డచ్‌వారికీ సమాధానం కుదర్లేదు. డచ్‌విధానం మారలేదని లెఫ్టినెంటు గవర్నరుజనరల్ వాన్‌మూక్ ప్రకటించినాడు. అమెరికా ఆస్ట్రేలియా బెల్జియం లతో సమితి ఏర్పాటుచేసిన మధ్యవర్తి సంఘం ఏంచేస్తున్నదో తెలియదు. జపాను కొరియాల విషయంలో బ్రిటన్, అమెరికా రష్యాలకు సమాధానం కుదరలేదు. ఎట్లాగో, ప్రాచ్యఖండంలో కొంతవరకు పరిష్కారమైంది బర్మా, సింహళాల భవిష్యత్తుకు సంబంధించిన సమస్యలు.

అమెరికా అధ్యక్షుడు ట్రూమన్

ప్రపంచ ఐక్యతను కోరుతున్నాడు యీనాడు ట్రూమన్ అధ్యక్షుడు.

అంతర్జాతీయ శాంతిసంస్థాపనకు ప్రధానంగా మూడు విషయాలు అవసరమని, స్వాతంత్ర్య దినోత్సవ సందర్భాన తన ఉపన్యాసంలో ట్రూమన్ అధ్యక్షుడు ఉద్ఘాటించాడు. అందు మొదటిదాని విషయంలో, జెఫర్సన్ 'స్వాతంత్ర్య ప్రకటన' నిమాటల నుదహరిస్తూ "నిర్భీతులైన ప్రజల సమ్మతిపైనే ప్రభుత్వాలకు అధికారం సంక్రమిస్తుందనే సాధారణ సూత్రానికి అంగీకరించి వ్యవహరించాలి." అని ట్రూమన్ అధ్యక్షుడన్నాడు.

రెండవది: మానవుల ప్రాథమికస్వత్వాలను, వివిధదేశాలు పరస్పర గౌరవించాలి. మూడవది: యీ ప్రపంచంలోని వసించే ప్రజలందరూ, తమతమ భావాలను, విజ్ఞానాన్ని పరస్పరం సంపూర్ణంగా స్వేచ్ఛగా వ్యక్తంచేసుకోడానికి, యేదేశానికి బతికైతే ఆదేశానికి పోవడానికి ప్రయాణం చేయడానికి స్వేచ్ఛావకాశాలుండడం, రాకపోకలకు యేవిధమైన అవాంతరాలు లేకుండా ఉండడం అవసరమని ట్రూమన్ అన్నాడు.

ప్రపంచశాంతిస్థాపన కుపయోగపడే నాల్గవ విషయం. "కేవలం జాతీయతకు కుంచింపచేయకుండా, యావత్తు ప్రపంచాన్ని దృష్టిలో ఉంచుకొని ప్రపంచ ఆర్థిక వ్యవస్థను దోహదమిచ్చే రీతిగా, వివిధ దేశాలు తమతమ ఆర్థిక విధానాలను నిర్మించుకోవాలి" అని ట్రూమన్ ఉద్ఘాటించాడు.

ఇది చాలా సముచితమైన సూచనే. తీవ్ర జాతీయవాదులకు, మూఢ స్వాతంత్ర్య ప్రియులకు యుద్ధ ప్రలాపులకు, తప్ప, యింకెవరికీ, యీ సూచనలో, యెటువంటి అభ్యంతరం ఉండదు. [illegible] దేశమేమీ లేదుకొని, ట్రూమన్ చెప్పిన ప్రపంచ ఆర్థిక వ్యవస్థకు, ఐరోపా ఆర్థిక వ్యవస్థకు పొంతనయేమీ లేదు. అదిగాక, అమెరికా యూరప్‌ల రెంటికీ సంబంధించిన ఆర్థికవ్యవస్థకూడా గాదు. అర్థపుష్ఠి జీవనానికై యిప్పుడు జరుగుతున్న నిర్మాణాత్మక కృషిలో ప్రస్తుతాని పాల్గొనకుండా వైదొలగియున్న రష్యాదేశం జనసంఖ్యను మినహాయించేసతుంలో, యూరప్‌ఖండంలో దాదాపు 35 కోట్ల మంది ప్రజలు నివసిస్తున్నారు. అమెరికాలో నివసించే జనసంఖ్య 18 కోట్లు. యూరోప్ అమెరికాల జనసంఖ్యను కలిపి చూచినా మొత్తం 53 కోట్లే. యావత్తు ప్రపంచంయొక్క జనాభా 200 కోట్లు.

మానవజాతి ఆర్థిక పునరుజ్జీవనానికై పార్యిస్ మహాసభలో ప్రారంభించిన ప్రయత్నాలలో, ప్రపంచ జనాభాలో దాదాపు 3 వంతులకు స్థానమే లేకుండాపోయింది. ఈ 150 కోట్ల ప్రజల ఉత్పత్తి వినిమయాలు చాలా స్వల్పమేనన్న విషయంయథార్థమేకాని,అదేపెద్ద ప్రతిబంధకముదే. ఈ ప్రతిబంధకం తొలగనంత కాలమూ యీ 150 కోట్ల జనానీకము స్వయంసమృద్ధమైన ఉత్పత్తి స్థాయిని అందుకోనంతకాలమూ, అటు యూరప్ గాని, యిటు అమెరికాగాని సుస్థిరశాంతి సౌభాగ్యాలతో విరాజిల్లే అవకాశం మృగ్యం

ప్రస్తుతానికి చూడండి. ఎవరోఘోరమైన ఆర్థిక సంక్షోభాన్ని నివారించడానికి జరిగే ప్రయత్నం [illegible] పాల్గొనకుండానే ఐరోపా [illegible] మైనా వైదొలగి ఉండవచ్చు. అమెరికా డాలర్లను స్వీకరించాలి అని యే రాజ్యాన్ని ఎవరూ బలాత్కరించబోరు. చాలా ఉదారబుద్ధితో మేము యిచ్చాపూర్వకంగా అమెరికా ఆర్థిక సహాయాన్ని అర్థిం

ఈ సువిశాల ప్రపంచం దాదాపు 200 కోట్ల ప్రజానీకం [illegible] [illegible] [illegible] అమెరికాల జనసంఖ్య 53 కోట్లు. మానవజాతి ఆర్థిక పునరుజ్జీవనకై నేడు ప్యారిస్‌లో సాగుతున్న సమాలోచనలలో ప్రపంచ జనాభాలో 3 వంతులకు స్థానమే లేకుండా చేయబడింది. ఈ నాటి మార్షల్ ప్రణాళిక ప్రకారం, ఆర్థికసహాయాన్నిచ్చే దేశం అమెరికా, ఆ సహాయాన్ని పొందేవి, బెవిన్ బిడాల్టుల ఆహ్వానాన్ని స్వీకరించిన యూరోప్‌దేశాలు. యావత్తు ప్రపంచానికి సంబంధించిన ఆర్థికవ్యవస్థను నిర్మించడానికి పూనుకొనే బదులు, కేవలం ఐరోపా ఆర్థిక పునరుద్ధరణపైనే తమ ప్రయత్నం కేంద్రీకరింపవలెనని అనే సిద్ధాంతం చాలా తప్పుడు సిద్ధాంతం. ప్రపంచ ప్రజానీకంలో మూడువంతులకు మార్షల్ ప్రణాళిక వర్తించకుండా చేయడం మూలంగా, ఐరోపా ఆర్థిక పునరుజ్జీవనం తీవ్ర అవరోధానికి గురికావలసి వస్తుంది. ఐరోపాకు యింత కూడు, గుడ్డ యిచ్చి జీవితావసరాలను అందజేయగల్గేది ఒక్క అమెరికాయే గాదు; ఇతరదేశాలుగూడ తోడ్పడగలవు.

పారిశ్రామికంగా ఐరోపా పునరుద్ధరణ యావత్తు ప్రపంచం పైనే ఎక్కువగా ఆధారపడివుంది. పరిశ్రమలకు కావలసిన ముడిపదార్థాలెన్నో యూరపులోగాని అమెరికాలోగాని లేవు. వీటిని యితర దేశాలనుండి దిగుమతి చేసుకోవాలసిందే.

కాబట్టి వివిధ ప్రపంచ దేశాలకు పారిస్ సమాలోచనలలో పాల్గొనగలిగే అవకాశాన్ని వెంటనే కల్పించాలి.

[illegible] ప్రపంచ ఆర్థిక వ్యవస్థకు [illegible] పూనుకోవాలి

చాయి అమెరికా సామ్రాజ్యవిస్తరణ కుప్పన్న కుతంత్రమే యీ మార్షల్ ప్రణాళిక అని సోవియట్ [illegible] పడితే, యేవిధమైన యిబ్బంది లేకుండా మార్షల్ ప్రణాళికను అమలు జరిపే కృషిలో పాల్గొనకుండా ఉండిపోవచ్చు. మాలటావ్ చేసింది యిదే.

కాని యింకో విషయంగూడ గమనించాలి మార్షల్ ప్రణాళిక ప్రయోజనాన్ని పొందాలని ఆకాంక్షించిన ప్రతిదేశానికి, యీ కృషిలో పాల్గొనే అవకాశంలేదు. ఆసియా, ఆఫ్రికా, ఆస్ట్రేలియా, లాటిన్ అమెరికా, కెనడాలు ప్యారిస్

లూయిస్ ఫిషర్

మహాసభకు ఆహ్వానింపబడలేదు. అయితే, ట్రూమన్ అధ్యక్షుడు ప్రతిపాదిస్తున్న ప్రపంచ ఆర్థికవ్యవస్థలో, యీ పైదేశాలు గూడా అంతర్భాగాలు కావా?

ఈనాడు మార్షల్ ప్రణాళిక అటు అమెరికాకు, యిటు యూరప్ రాజ్యాలకు మాత్రమే సంబంధించివుంది. ఆర్థిక సహాయాన్నిచ్చే దేశం అమెరికా. ఆసహాయాన్ని స్వీకరించేవి, బెవిన్ బిడాల్టుల ఆహ్వానాన్ని అంగీకరించిన, ఐరోపా రాజ్యాలు.

ఒక్క అమెరికాయేగాదు, కెనడా, అర్జెంటినా, మెక్సికో, వనిజులా, బ్రెజిల్, అర్జెంటినా, ఉత్తర ఆఫ్రికా, ఈజిప్టు, దక్షిణాఫ్రికా, ఆస్ట్రేలియా, న్యూజిలాండ్, ఇండోనీషియా, [illegible], బర్మా, మలయా, ఇండియా దేశాలుకూడా సహాయం చేసే సామర్థ్యంగల [illegible]. యథార్థానికి ఎంత బీదదేశానికైనా యిచ్చి పుచ్చుకోగల శక్తి ఉంటుంది. యావత్తు ప్రపంచ ఆర్థిక వ్యవస్థను ఒకప్రక్కకు నెట్టి కేవలం, ఐరోపా ఆర్థికవ్యవస్థపైనే కేంద్రీకరించాలనే సిద్ధాంతం చాలా తప్పుడు సిద్ధాంతం. ప్రపంచంలో దాదాపు మూడువంతుల ప్రజానీకానికి మార్షల్ ప్రణాళికను వర్తింపకుండచేయడం మూలంగా, యూరప్ ఆర్థిక పునరుజ్జీవనానికి పెద్ద అవరోధం కలుగుతుంది.

అందుచేత తక్షణం చేయవలసింది యితరదేశాల ప్రభుత్వాలనుగూడా ప్యారిస్ మహాసభకు ఆహ్వానించడం లేదా, ఆసియా, ఆఫ్రికా, లాటిన్ అమెరికా ఖండాలకు చెందిన దేశాల ప్రభుత్వాలతో విడిగా సమావేశపర్చడం. కెనడాను

[మిగత 8 వ పేజీ]

బ్రిటన్‌లో యుద్ధానికి పూర్వంకంటే ఇప్పుడు ఒకకోటి ఎకరాలభూమి ఎక్కువ సాగు అవుతోంది. ఆ దేశానికి అవసరమైన ఆహారపదార్థాలు 100 కి 70 వంతులు ఆ దేశంలోనే ఉత్పత్తి అవుతున్నాయి. సముద్ర సమీపంలోని ఒక పొలంలో కోత జరుగుతూండడం ఈ చిత్రంలో కనపడుతోంది.

ఇరకాటంగా ఉండే ప్రదేశాలలోని మెరకపల్లాలను సమంచేసేందుకు ఉపయోగపడే కాఫ్‌డోజర్ అనే యంత్రం. పదిమంది మనుష్యులు చేసేపనిని ఈ ఒక్క యంత్రం చేస్తుంది. బ్రిటిషు ఇంజనీరులు దీనిని తయారుచేశారు.

బ్రిటిష్ కర్షకులకు ప్రభుత్వ సహాయం
యంత్రాల సాగుతో పంట ఎక్కువ చేయడానికి ప్రయత్నాలు

ద్వితీయ ప్రపంచ సంగ్రామం ఆరంభించినవాటినుంచీ బ్రిటను వ్యవసాయం చాలా వేగంగా అభివృద్ధి పొందింది. అంతకుముందు బ్రిటనుకు కావలసిన ఆహారంలో 2 వంతులు బయట నుంచి వచ్చేది 1 వంతు మాత్రమే బ్రిటనులో పండేది. అటువంటిదిప్పుడు తల్లకిందులై ఒకవంతుమాత్రమే బయటనుంచి దిగుమతి చేసుకోవలసి వస్తోంది.

వ్యవసాయంలో నూతన పద్ధతులవలంబించకపోయినట్లయితే ఇంత అభివృద్ధి సాధ్యమయ్యేదికాదు. ఈ నాడు ప్రపంచంలో అన్ని దేశాల్లోనూ బ్రిటనులో ఉన్నంత యాంత్రిక వ్యవసాయం మరెక్కడా లేదు.

ద్వితీయ ప్రపంచ సంగ్రామానికిముందు బ్రిటనులో ఉన్న ట్రాక్టర్ల సంఖ్య 55 వేలు. 1946 వచ్చేసరికి 2 లక్షలకు పెరిగిపోయింది. వ్యవసాయ పరికరాల అభివృద్ధికి సూచక సంఖ్యలను పరిశీలిస్తే ఈ సంగతి మరింత సుస్పష్టమవుతుంది.

అణువణువుగా పరిశ్రమలలో నిండి ఉన్న బ్రిటనువంటిదేశంలో వ్యవసాయం చాలా ముఖ్యమైనది. ద్వితీయ ప్రపంచ యుద్ధం దీని ప్రాముఖ్యాన్ని మరింత సుస్పష్టంచేసింది. ఇప్పటి ప్రభుత్వం గూడా జాతీయపునర్నిర్మాణంలో వ్యవసాయానికివ్వవలసిన ప్రాముఖ్యాన్ని గుర్తించింది. యుద్ధకాలంలో ఉత్పత్తి, పంపకం, వ్యవసాయ యంత్రసామగ్రి అన్నీకూడా కేంద్రవ్యవస్థ అధీనంలో ఉండేవి. వ్యవసాయంలో అధికంగా మనుష్యులను ఉపయోగించడం సాధ్యంకాక పోబట్టి వారిస్థానంలో యంత్రాలనే ఎక్కువగా వినియోగించవలసి వచ్చింది. అయినప్పటికీ స్త్రీల వ్యవసాయసైన్యం 80 వేలమంది సభ్యులతో చాలా అమూల్యమైన పనిచేసింది.

బ్రిటను వ్యవసాయ పరికరాల పరిశ్రమ కూడా చాలా ముఖ్యమైనది. అవసరమైన యంత్రాలన్నింటినీ చాలాభాగం బ్రిటనే ఉత్పత్తి చేసుకుంటోంది. ప్రత్యేక ప్రయోజనాలకు అవసరమైన కొన్నింటినిమాత్రం అమెరికా, కెనడా, ఆస్ట్రేలియాలనుండి తెప్పించుకుంటోంది. ద్వితీయప్రపంచయుద్ధం ముగిసేనాటికి ఈ దినుసులుకూడా తగ్గిపోయాయి.

వ్యవసాయ బిల్లు

ధరలు నిర్ణీతంగా ఉండడంవల్ల కూడా కృషీవలులు ముందే ఒక ప్రణాళిక నిర్ణయించుకుని దానిప్రకారం పనిచెయ్యడానికి వీలవుతోంది. పండించిన పంటకు కొనేవారిని చూపించడమే కాక ఇంత ఫలితం లభిస్తుందని ముందే తెలియజెయ్యడంకోసం ప్రభుత్వం ఒక కొత్తబిల్లును ప్రవేశపెడుతోంది.

ఈ బిల్లులో ముఖ్యమైన విషయాలు చాలా ఉన్నాయి.

ఒక రైతు తాను కౌలుతీసుకున్న భూమికి బాగా బలంచేసినందువల్ల విడిచిపెట్టి వెళ్లేటప్పుడు భూభాగమందును తనకు తగిన పరిహారమిమ్మని కోరవచ్చు. ఈ అవకాశం కల్పించడంవల్ల బ్రిటను రైతులకు చాలా స్థైర్యంవస్తుంది. బ్రిటిషు రైతుల్లో చాలామంది పట్టి కౌలుదార్లె!

ఉన్నభూమిలోనే ఎక్కువపంట పండించడానికి ఈ బిల్లు మూలంగా ప్రభుత్వం ద్రవ్యసహాయం చెయ్యాలని ఆలోచిస్తోంది. పెట్టుబడి కయ్యేఖర్చులో చాలా తక్కువ వడ్డీరేటుతో 75 వంతులు ప్రభుత్వం రైతుకిస్తుంది. దీన్ని పది పన్నెండేళ్ళలో కొంచెం కొంచెంగా ప్రభుత్వ రాబట్టుకొంటుంది. ఇట్టి ద్రవ్యసహాయంవల్ల చిన్నచిన్న వ్యవసాయదార్ల అభివృద్ధికి చాలా దోహదం కలుగుతుంది.

ఇంగ్లాండులో భూమి తక్కువైనందువల్ల గాజుకొట్టాలలో పంటపండించడం చాలా విరివిగా పెరిగింది. భూమిమీద పండే పంటకుండే తెగుళ్ళు ఇబ్బంది ఈ పంటలకుండదు. ఒక రైతు ఒక ఎకరం గాజుకప్పిన దొడ్డిలో 6 టన్నులటొమాటోలు పండించాడు. అయితే ఇటువంటి వ్యవసాయానికి చాలా పెట్టుబడి కావాలి. దీనికిగూడా ప్రభుత్వసహాయం ఉంటుంది.

చిన్నరైతుల సుస్థిరతవల్ల బ్రిటనుకు ర్వాతప్రయోజనం కూడా ఉన్నది. చిన్నరైతులు ఎక్కువగా ఉంటే దేశానికి కావలసిన పంట దేశంలోనే విరిగా లభిస్తుంది. విస్తీర్ణం పెద్దదైన కొద్ది ఇబ్బడి ముబ్బడి పంట పండించడం సాధ్యంకాదు. పునర్నిర్మాణదశ దాటినతర్వాత బ్రిటను తనకు కావలసిన ఆహారపదార్థాలను విదేశాలనుండి దిగుమతి చేసుకున్నా చిన్నరైతుల ఉనికివల్ల బ్రిటను ఆహారపరిస్థితి ఎప్పటికీ దెబ్బతినదు.

శాస్త్రపరిశోధనలు
అణుశాస్త్ర విజ్ఞానంలో అమెరికా ముందంజ

సీసం, ప్లాటినం, బిస్మత్, టాంటియమ్, థాలియమ్ అను మరి అయిదు ధాతువులను విచ్ఛిన్నం చెయ్యగలగడంతో అణువిజ్ఞాన శాస్త్రంలో అమెరికా చాలా పురోగమించినట్లయింది.

ఆటంబాంబు భయంకరత్వం

"ఈనాడు అమెరికా తయారుచేయగలిగిన రెండు ఆటంబాంబులు ఒక్కసారి ప్రేలినట్లయితే అమెరికా యావత్తూ వాసయోగ్యం కాకుండా నాశనమవుతుంది. కాని మన ఆదర్శం అదికాదు. అణుదేర్ల లో ప్రపంచాన్ని అంతటినీ సంపూర్ణంగా నాగరికం చెయ్యడమే మన ఆదర్శంగా ఉండాలి. దానికి విద్యాబోధక చలనచిత్రాలు బాగా ఉపయోగిస్తాయి" అని చికాగో విశ్వవిద్యాలయం ఛాన్సెలర్ రాబర్ట్ హచిన్స్ దర్శన విద్యాప్రచారక సంఘ నాయకులతో అన్నారు.

* * *

130 వళ్ళ వృద్ధపురుషుని మొదటి రైలు ప్రయాణం

ఆఫ్రికాలో యుపింగ్టన్ గ్రామవాసియైన 130 ఏళ్ల వయస్సుగల ఏప్రిల్ స్ప్రింకాన్ అనే వృద్ధుడు తన జీవితంలో మొట్టమొదటిసారి రైలు ప్రయాణం చేసేటందుకు చాలా ఆతుర్దాతో సన్నాహాలు చేసుకుంటున్నాడు. ఇన్నాళ్లూ ఊరుకున్నదానికి బదులుగా ఇప్పుడు ఒక్కమాటుగా వెయ్యి మైళ్ళు ప్రయాణం చేస్తాడట.

ప్రఖ్యాత ఆంగ్లకథానికా రచయిత ఓ హెన్రీ

"నువ్వు అలా సోఫాలో కూర్చో!

ఇప్పుడొక కథ వ్రాసెయ్యాలి. నాకొక చక్కని ఊహ తోచింది కాని ఎదురుగా ఒక నిదర్శనం ఉంటే తప్ప కథ నడవదు. నిన్నూ నీ పెళ్లాన్నీగురించి ఒక కథ వ్రాయబోతున్నాను. మీ ఆవిడతో నే నెప్పుడూ మాట్లాడలేదు గాని మీ ఇద్దరూ ఒకరికొకరు త్యాగం చేసుకునేవా రనుకుంటాను. అవునా! సరే! నువ్విల్లాగే సోఫాలో పడుకో: నన్ను మాత్రం కదిలించకు!"

తనతో కబుర్లాడాలని వచ్చిన స్నేహితుడు లిండ్సే డెవిసన్‌ను అల్లా ఆజ్ఞాపించి కూర్చోబెట్టి మూడుగంటలసేపట్లో ఓ. హెన్రీ 'ది గిఫ్ట్ ఆఫ్ ది మాగీ' అనేకథ పూర్తిచేశాడు. అదొక క్రిస్టమసు కథ. అందులో భర్తయందు అత్యధిక ప్రేమగల భార్య ఆయన గడియారం గొలుసుకోసం తనసుదీర్ఘ కేశపాశాలను కత్తిరించి అమ్మివేస్తుంది. ఈలోగా భర్త తన ప్రేయసి సుకుమార కుంతలాలకోసం ఆ గడియారాన్నే అమ్మివేస్తాడు.

ఓ. హెన్రీ గొప్పతనం ఇందులోనే ఉన్నది. ఆయన వ్రాసిన ప్రతికథలోనూ ఈ హఠాత్పరిణామం తప్పకుండా ఉంటుంది. దీనివల్లే ఆయన జగత్ప్రఖ్యాత కథానికా రచయిత అయ్యాడు.

ఓ హెన్రీ తన రోజుల్లో చాల ప్రాముఖ్యం వహించాడు, వీధిలో జట్కా తోలేవాడి దగ్గర నుంచి కథ చెప్పడంలో ప్రావీణ్యం గడించిన రడ్‌యార్డ్ కిప్లింగువరకూ ప్రతివారూ ఆయన కథలు చదివి ఆనందించేవారు. కాని వ్యక్తిగతంగా మాత్రం ఆయనెవ్వరూ ఎరగరు. కథల్లో ఎంత చమత్కారంగా ఉన్నా ప్రత్యక్ష జీవితంలో ఆయన గాంభీర్యాన్ని చూచి సన్నిహితమిత్రులే అర్థంకాక తన్నుకునేవారు.

ఓ. హెన్రీ అసలు పేరు విల్లియమ్ సిడ్నీ పోర్టర్. ఆయన మంచి దృఢకాయుడు. ముఖలక్షణాలు కొట్టవచ్చినట్లు కనబడతాయి. ఒకసారి తన్ను చూడడానికి వచ్చినవారితో "ఆరోగ్యమైన కసాయివాణ్ణిలా కనిపిస్తున్నానండి! చాలు!" అని తన ఆకారంగూర్చి ఆయనే సూచించాడు.

ఓ. హెన్రీ మనసు చాలా మధురమైనది. ఆయన ఊహాశక్తి లోకాతీతం. ఆయన రచనలో ఒక విధమైన సౌకుమార్యం, గాఢ మానవత్వం, పరాజయం ఎరగని సున్నితమైన హాస్యం, సర్వవ్యాప్తమైన సహనం ప్రత్యక్షరంలోనూ కనిపిస్తాయి. ఆయన వ్రాసిన 250 కథానికల్లో చాలాభాగం న్యూయార్కులో ఉన్న 8 ఏళ్లల్లో వ్రాసినవే. తన చుట్టూ ఉన్న జీవితంలోనుంచే ఆయన కథావస్తువు ఏరుకునేవాడు. "మానవహృదయంలో ప్రతిదశా ఒక్కొక్కరచన కాధారమవుతుంది" అని ఆయనే ఒకసారి అన్నాడు.

'ద కాప్ అండ్ ది ఆంథెమ్' అనే కథలో బ్రతుకు చెప్పలేని ఒకడు ... ఉంటాడు. అతను పోలీసులకు స్వాధీనమైతే తన్ను శీతాకాలంలో వెచ్చగాఉండే కార్ఖానాకు పంపిస్తారుగదా అని ఎంతో ప్రయత్నంచేస్తాడు. ఒక హోటలులో తిని దబ్బివ్వను పొమ్మంటాడు. ఒకగొడుగు దొంగతనంచేసి, ఒక కిటికీ పగలగొట్టి, ఒకస్త్రీని అవమానించి ఎన్నెన్నో చెడుపనులు చేస్తాడు. కాని ఏ పోలీసు అతన్ని పట్టుకోడు. ఒకసారి పోతూ పోతూ అతను ఒక చర్చిదగ్గర ఆగాడు. అందులో భక్తులందరూ చేస్తున్న దైవప్రార్థన విని అతనిహృదయం ద్రవీభూతమై మనస్సు మారుతుంది. కష్టపడి ఒక ఉద్యోగం సంపాదించుకుని సత్రమమార్గంలో నూతనజీవితం ప్రారంభిస్తాడు. ఆరోజుల్లో పోలీసులు వచ్చి వెనకటినేరాలకు అతన్ని అరెస్టుచేస్తారు. అతడు దోషి. మర్నాటి ఉదయం మేజస్ట్రేటు అతనికి మూడునెలలు శిక్ష విధిస్తాడు.

ఇల్లాగే ఓ. హెన్రీ కథలన్నీ సామాన్య ప్రజాజీవితానికే సంబంధించి ఉంటాయి. కాఫీ హోటల్‌వాలాలు, బండ్లుతోలేవాళ్లు, దొంగలు, పోలీసులు, నటకులు, షాపుకాడు గుమాస్తాలు. ఇల్లాంటివాళ్ళను గురించే ఎక్కువగా ఉంటాయి.

ఆయన మొదట్లో వ్రాసిన కథలకు అట్టే డబ్బు వచ్చేదికాదు. రానురాను డబ్బూ పెరిగింది, కీర్తీ పెరిగింది. కథకు మొదట్లో 17 డాలర్లు, ఆతర్వాత 36 డాలర్లు వచ్చేవి. ఒకసంవత్సరం 'వరల్డు' అనే న్యూయార్కు పత్రికకు కథకు 100 డాలర్ల చొప్పున ఒక్కవారమైనా విడవకుండా 53 వారాలూ వ్రాసి పంపాడు.

ఎంత సారవంతమైన మెదడైనా ప్రతినిత్యమూ కొత్తకల్పనలు చెయ్యడమంటే ఏమంత సామాన్యమైన పనికాదు. అయితే ఓ. హెన్రీ మాత్రం కాయితం కలం పుచ్చుకుని వ్రాయడంలో పడేబాధ కల్పించడానికి ఎన్నడూ ఊండేవాడుకాదు. ఒకసారి పత్రికాప్రతినిధి వచ్చి ఇవు కిస్తామన్న కథ పూర్తి అయిందా అని అడిగాడు.

"ఆ! అయింది"

"అయితే నాకు వ్రాత ఇప్పిస్తారా?"

"కాగితంమీద పెట్టలేదయ్యా ఇంకా; అంతా ఇక్కడ ఉంది" అంటూ ఓ. హెన్రీ బుఱ్ఱ చూపించాడు.

ఓ. హెన్రీ ఇస్తానన్న సమయానికి ఎవ్వరికీ కథ లివ్వగలిగేవాడుకాదు. వ్రాయడ మాలస్యమయికాదు, దాన్ని ఇంకెవరికైనా అమ్మివేసుకునేవాడు. రచయిత లందరిమాదిరిగానే ఆయనకూ డబ్బు ఇబ్బంది మహా ఎక్కువ.

ఆయన మితభాషిత్వానికీ, మారుపేరు పెట్టుకోవడానికీ కారణ మేమిటో చాలామందికి తెలియదు. మాటోటి సన్నిహితులు మాత్రం ఆయన ఒకప్పుడు కారాగారశిక్ష అనుభవించడమే కారణమేమో అనుకునేవాళ్ళం. ఈ విషయమై ఆయన తన మనస్సులో చాలా బాధపడేవాడు. అందుకనే ఇతరులతో మాట్లాడేటప్పుడుగూడా ఎవర్నిగురించీ వ్యక్తిగతమైన ప్రశ్నలు వేసేవాడుకాదు. తన్నుగూడా అల్లాంటి వడుగుతారనే ఆయన భయం. ఈ భయంతోనే ఆయన నిగ్రహం పాటించి ఒకరకంగా జీవితంయావత్తూ కారాగారశిక్షను అనుభవిస్తూనే ఉన్నాడు.

అంతర్నిగూఢమయిన ఈ మితభాషిత్వం మినహాయిస్తే ఆయన సాంగత్యం చాలా సరదాగా ఉండేది. ఏపని చెయ్యడానికైనా ఎప్పుడూ హుషారుగా ఉండేవాడు.

ఒకసారి నేనే ఆయన్ను కథానికారచనలో కిటుకేమిటో చెప్పమని అడిగినట్లు జ్ఞాపకం. "అదే ముందోయ్! చాలా తేలిక! ఎల్లా ముగించాలో ఆలోచించుకో! కథ వ్రాసెయ్! అంతే!" అని ఆయన సమాధాన మిచ్చాడు. నిజమే! ఆయన ఏకథ వ్రాసినా అట్లాగే వ్రాస్తాడని పిస్తుంది. 'అద్భుతంగా ముగిసి పాఠకులకు సంతోషం కలిగించే కథ వ్రాయి. కథానికారచనకు ఇది ఒక్కటే సూత్రం! రెండోది లేదు' అని ఆయనే అన్నాడు.

విల్లియమ్ సిడ్నీపోర్టర్ జీవితమే ఒక చిత్రమైన కథ. ఆయన 19 ఏళ్ళ వయస్సులో జన్మస్థానం గ్రీన్స్‌బరోనుంచి 1882 లో ఆరోగ్యంకోసం టెక్సాస్ వెళ్లాడు. అక్కడ ఒకచోట గుమాస్తాపని చేస్తూ ఎథోల్ ఈస్టీస్ అనే అమ్మాయిని ప్రేమించి ఆమెతో పారిపోయాడు. ప్రథమసంతానం మార్గరెట్ పుట్టినతర్వాత ఆస్టిన్ (భార్య జన్మస్థానం) లోనే ఒక బ్యాంకులో షరాఫ్‌గా చేరాడు. అక్కడ ఉన్నప్పుడే తిరుగుడుబండ (రోలింగ్ స్టోన్) అనేపేరుతో ఒక వారపత్రిక ప్రకటించాలని ప్రయత్నించాడు. ఆ రోజుల్లోనే పోర్టర్ లెక్కపుస్తకాల్లో తప్పులు పట్టుబడ్డాయి. కాని పై ఉద్యోగులు అతన్ని అరెస్టు చేయించక రోజం పూర్తిచేసేవారు

[మిగతా 6 వ పేజీ]

అవి, ఇవి, అన్నీ

విషపానంతో విశ్వాసపరీక్ష

దైవవిశ్వాసం ఉంటే సర్పవిషం త్రాగినా అపాయంఉండదని సెయింట్ మార్క్ అన్నాడు. ఈ విషయంచెప్పి రెవరెండ్ గార్డన్ మిల్లర్ అనేఆయన తన గ్రామీణులను విశ్వాసపరీక్ష చెయ్యడం మొదలుపెట్టాడు. ఒక అనుయాయుడు అల్లా విషం పుచ్చుకుని చనిపోయినతర్వాత పోలీసులు ఈ మిల్లరును పట్టుకున్నారు.

"అతనికి పూర్ణవిశ్వాసం లేదుకాబోలు. అందుకని చచ్చిపోయాడు" అని అంటాడే గాని మిల్లర్ తనతప్పు తెలుసుకోలేదు.

ఈ మిల్లర్ ఫ్రీచర్చి ఆఫ్ గాడ్ సంస్థకు అధిపతి. ఈ సంస్థలో వారందరూ తమ విశ్వాసం పరీక్షించుకోడానికి ఇల్లాగే విషంత్రాగుతూ ఉంటారట.

* * *

సంతానాభివృద్ధికి ప్రభుత్వ ఋణాలు

ముగ్గురుపిల్లలు పుట్టినతర్వాత రద్దుఅయిపోయే పద్ధతిలో నూతనంగా వివాహం చేసుకునే దంపతులకు 200 పౌండ్ల ఋణం ఇప్పించాలని ఆస్ట్రేలియా పార్లమెంటు ఒక పథకాన్ని చర్చిస్తున్నట్లు పార్లమెంటుసభ్యుడు లెస్ హేలెన్ ప్రకటించాడు.

ఈ ఋణం ఇచ్చేటప్పుడు తిరిగి "ఎల్లా వస్తుందో" అన్న విషయం ఆలోచించరట గాని వధువులలో భార్యవయస్సుకు ఒక పరిమితి ఏర్పరుస్తారట. అసలు పిల్లలే పుట్టకపోయినా ముగ్గురికంటే తక్కువ పుట్టినా ఇచ్చినఋణంలో నిర్ణీతమైన భాగం తిరిగి ప్రభుత్వానికి ఆరేళ్లలో ఇచ్చివెయ్యాలి.

అంధురాలికి నేత్రదానం

లండన్, సెప్టెంబరు 24: 17 ఏళ్ళనుంచీ గ్రుడ్డిగా ఉన్న ఒక స్త్రీకి ఎవరైనా ఒక కన్ను ఇచ్చినట్లయితే చూపు తెప్పించగలమని నేత్ర చికిత్సకులు చెప్పినకారణాన కన్నామ్‌లో హెబ్బరన్ గ్రామకాపురస్థుడు జేమ్స్ వెయిటు తన కన్ను ఇచ్చాడు. ఈ ఉదార పురుషుడు 8 గురు బిడ్డల తండ్రి. వైద్యులు ఆ అంధురాలికి ఒక కన్ను బాగుచేశారు. మరొక కన్ను లభిస్తే ఆమెకు చూపు పూర్తిగా వస్తుందట.

* * *

నా పేరా?......

బోర్డ్ సమీపంలోని సెయింట్ ఫాంఘ్ లాగ్రాండ్ ఆస్పత్రిలో ఒక రోగిస్థూలాది మూడు రాజ్యాల రహస్యోద్యోగులు. అతనెవరో తెలుసుకోలేక తికమక పడ్డారు. యుద్ధంలో బ్రిటిషువారి ఏజెంటుగా ఉన్నానని అనుకుంటున్నాడు గాని అతని పేరేమిటో అతనికే తెలియదట. ఏదేశంవాడనో చెప్పకున్నా గుర్తు లేదంటాడు. ఏవో ఇంజెక్షన్లు ఇచ్చి ఒకు తేలియని స్థితి తెస్తే తన కిద్దరు కుమార్తెలున్నట్లు తెలియవచ్చిందానే అంటూ ఉంటాడు.

1943 లో హాంబర్గు పట్నంమీద రాయల్ వైమానిక దళంవారు దాడిచేసి వెళ్లిన తరువాత తప్పించుకు పారిపోయిన ఫ్రెంచి ఖైదీలకు ఈ వ్యక్తి అడివిలో కనిపించాడట. అతనిముఖమంతా కాలుకుపోయి. ముందుపళ్లు రాలిపోయి చాలా వికృతంగా ఉన్నాడు. దీన్నిబట్టి ఆలోచిస్తే గాలిగుమ్మటంలోనుంచి దిగేటప్పుడు దెబ్బతిని పూర్వస్మృతి కోల్పోయాడేమో అనిపిస్తుంది.

దేశ ఆహారపరిస్థితిలో అతిప్రమాదభరితమైన పరిణామం

"మరణ కారణాలను సాకల్యంగా విచారించాలి"

ఆహారక్షామాన్నిగూర్చి డాక్టరు పట్టాభి ప్రకటన

"రంప చోడవరంలో అన్నంలేక 14 గురు మరణించారన్న వార్త అధికారులు మామూలు ధోరణిలో నిరాకరిస్తున్నా, ఈవిషయాన్ని తప్పకుండా ప్రభుత్వంవారు సక్రమంగా విచారించవలెను." అని డా॥ భోగరాజు పట్టాభిసీతారామయ్య పంతులుగారిని శుక్రవారం ఆంధ్రపత్రిక ప్రతినిధి సందర్శించగా చెప్పిరి.

ఆ సంఘటనను గమనించారా, క్షామ నివారణకు మార్గాన్ని సూచిస్తారా అని అడగ్గా డాక్టరుగారిట్లు చెప్పిరి.

"దాన్ని గమనించాను గాని జాగ్రత్తగా పరిశీలించి చూడలేదు. అయితే అన్నంలేక 14 గురు చచ్చిపోయారన్న వార్త నిజంగా అన్నంలేకనే సంభవించకపోవచ్చు. ఒకవేళ అన్నంలేక చచ్చిపోయినా అధికారులు మామూలు ధోరణిలో కాదని చెప్పినంత మాత్రాన ఊరుకోక ప్రభుత్వం ఈ విషయాన్ని సాకల్యంగా విచారించవలసి ఉన్నది. అసలు ఇవి ఎటుల సంభవించినవి? సరిఅయిన ఆహారము లేక, చెడు ఆహారమును తినుటవల్ల వచ్చినదా! లేక మామూలుగా తినే అన్నం దొరకక వాటి స్థానే ఏమన్నా తిన్నందువల్ల మరణము సంభవించినదా? అని విచారించవలెను. అన్నము లేకనే సంభవించినట్లయితే వెంటనే ప్రభుత్వము దాన్ని సరికట్టుటకు కంకణము కట్టుకొనవలెను. అటువంటి మరణాలు అగోచరంగానూ, దుష్పహంగానూ గూడా ప్రాప్తిస్తూ ఉంటయి. అవి అనుమానానికి, నిదానానికి అతీతంగాగూడా వస్తూ ఉంటాయి.

ఒకచోట జ్వరమొచ్చినదంటే ఆరోగ్యాధికారులు దానిని స్వల్పమైన మ్యాలేరియా క్రిందనో, కుష్ఠరోగమునకు సంబంధించినదానిక్రిందనో, మరేదానిక్రిందనో పరిగణించుటకగ్గు. కలరాను, గ్రహణి క్రింద పరిగణించుటయు కద్దు. అనుమానంకల్గినంతనే కలవరం చెందుట ఎంత అనగత్యమో నిజముగా రోగపీడితుల నిర్లక్ష్యము చేయుటగూడా కూడదు. ఈ విషయమును బాగా విచారించి బాధితులకు అవశ్యము సహాయముచేసి, కర్తవ్యమును ప్రభుత్వము నెరవేర్చవలెను.

ఇక ధాన్యసేకరణ సందర్భమున ఆంధ్రజిల్లాలు వెనకపడ్డవన్న మాట మన ప్రతిష్ఠను ఇనుమడింపజేయదు. మిగులు ఉన్నవారు ప్రతివారు ప్రభుత్వమునకు ధాన్యమును ఇవ్వవలెను. నేడు భారతదేశము ఏకము అఖండము. ఒక ప్రాంతమున ప్రజలు తిండిలేక బాధపడుచున్నారన్న అది ఇతర ప్రాంతములకు గూడా సంబంధించినదే. వాస్తవమునకు ఆహార విషయమున ప్రపంచమంతయూ ఏకముగా పరిగణింపబడుచున్నది.

హెచ్చుధరల నివ్వలేదన్న కారణమున నిల్వల అట్టే ఉంచుకొనుట పూర్తిగా అపేక్షణీయమైనది. అపేక్షకమే కాక, విశ్టమైనది. ధాన్యముధర హెచ్చుటతో ఇతరవస్తువులధరయూ పెరుగును. అంతేకాక, ఇతర అవసరవస్తువులకు రైతు తనకు సరసమైన ధరలకు, కంట్రోలుచేసి ఇప్పించమని కోరుట న్యాయము. తనకు హెచ్చుధర రావాలనే ఆత్రంలో గినక్రింద పనిచేసే పాలేరుకు ఈ హెచ్చుధరలవల్ల మొదటిదెబ్బ తగులునని రైతు గుర్తించక తప్పదు. అందువల్ల రైతు, అతనికుటుంబం, బంధువులు, పాలేర్లు, వృత్తుల్లో ఉన్నవారు సర్వ్యతం దరి యోగక్షేమాలను విచారించి, ప్రభుత్వం ధరలు నిర్ణయించవలసి ఉంటుంది. ఈ నింపాదలలోనే సంచేసి ధరలు హెచ్చించాలనే వారి ఆందోళనను సమగ్రదృష్టితో పరిశీలించవలసి ఉన్నది. ధాన్యం అమ్మరాదని ప్రోత్సహిస్తున్నారనే తీవ్ర ఆరోపణలు వచ్చినయి. ఆహార సంక్షోభం ఉంటూ ఉండగా ధాన్యం అమ్మరాదనటం సంఘక్షేమానికి ప్రతికూలమైన విషయం. అయితే నాకు కొన్ని చింత ఆలోచనలు కల్గినయి.

ఒక వారానికి నిల్వలు ఉన్నయి. రెండు వారాలకే అయిపోతున్నయి అని ప్రభుత్వం ప్రకటనలు చెయ్యటంవల్ల మేలుకన్న కీడు ఎక్కువ కలుగుతోంది. ప్రజల్లో కలవరం చెలరేగుతోంది. ధాన్యం అయిపోతున్నా యనడంతోనే ముందుసంగతి ఏమిరా అనే భయంతో ఉన్నవి గూడా అనందా చేస్తున్నారు. వచ్చేఏడు, పైఏడుగతేంగానని ధోరణిలోనూ, నిల్వచేసుకుంటున్నారు. నా దగ్గరకు ఒక రైతువచ్చాడు ఈ మధ్యన. అతను కొంచెం పరాకుగా ఉన్నా, కొన్ని గంటలు నాతో గడిపాడు. అయితే అతను కొంచెం మతిచెడిందని అతని నిర్ణయాలను బట్టి అనుకున్నాను గాని, చెప్పే విషయాలు గాని వాదాలు గాని చాలా యుక్తంగానూ, వాస్తవంగానూ, ఉంటూ వచ్చాయి. పత్రికల్లో ప్రభుత్వం వేసే విషయాలను చూచి ప్రజలు దాచుకుంటున్నారనీ, గడ్డిమట్టిక్రింద పాతర్లలోనూ దాస్తున్నారనీ తనతో వస్తే ఫలాన ఊరి ఫలాన చోట ఫలానవారు దాస్తున్నారని చెప్పాడు. పత్రికలు చదివేవారు సర్వసాధారణంగా నిల్వలు లేనివాళ్లు. అయితే కొల్ల చదివి, చదువుకోనివాళ్లకు ఈ కబురు అందచేసే సరికి ద్విగుణీకృతంగా సంక్షోభం పుట్టుకు వస్తుంది. అంతటితో సాధారణంగా మామూలు ధోరణిలో వ్యవహారం నడుపుకొని పోయేవాళ్లు అసాధారణ మార్గాలు తొక్కుతారు. గతంలో వ్యాప్తిచేసిన కలవరవార్తలకు విరుగుడుగా ప్రభుత్వం ప్రజల్లో విశ్వాసం కలిగించేట్లు వర్తించాలి. ఆహార ప్రకటనలు అప్పటప్పటి పరిస్థితులను తెలపటానికి తోడ్పడవచ్చు. అటువంటి ప్రకటనలు మంచి కన్న ఎక్కువ చెడ్డ చేస్తాయా అన్న విషయాన్ని స్వతంత్రంగా తీర్మానించుకోవలసి ఉంటుంది"

రేషనింగ్ విధానం భగ్నం కావచ్చునని రాజెన్‌బాబు హెచ్చరిక

ఆస్ట్రేలియానుంచి సాలీనా 10 లక్షల టన్నుల గోధుమలు దిగుమతి చేయడానికి ప్రత్యేక రాయబారం

న్యూఢిల్లీ, సెప్టెంబరు 26: దేశ ఆహార పరిస్థితి అతి ప్రమాదభరితముగావున్నదని భారతప్రభుత్వ ఆహారశాఖామంత్రి డా॥ రాజేంద్రప్రసాద్‌గారు నేడొక ప్రకటనలో తెలియజేశారు. "ప్రభుత్వంవద్ద నిలువలు అతితక్కువగా వున్నవి. దేశంలో కొన్నిచోట్ల రేషనింగు పద్ధతి భగ్నమైపోవుటయేగాక, రేషన్ మొత్తములో ఎక్కువ తగ్గింపులను కూడా సహించుటకు ప్రజలుసిద్ధమైయుండాలి. మనం గడపవలసిన మాసాలలో అక్టోబరు, నవంబరు నెలలు అతి గడ్డురోజులు," అన్నారు.

"ఈలాంటి కష్టాలన్నీ టెని తరుణముతో ఓర్చుకున్నచో, ఈ విషమ పరిస్థితినుండి బైటపడవచ్చును. కష్టకాలం చాల తక్కువరోజులు మాత్రమే ఉంటుంది. ఈసంవత్సరం ఖరీఫ్ పంటలు నూర్పబడటంతో పరిస్థితి చక్కబడగలదు గనుక కొంతకాలం సహించాల్సే వున్నది." అనికూడా డా॥ ప్రసాద్ చెప్పారు.

"దేశంలో ఆహారపరిస్థితి చాల నిరాశాపూరితంగా వున్నది. మనమొక కష్టకాలము నెదుర్కొనబోవుచున్నాము. ఈ కష్టకాలం కొద్ది వారాలపాటుకన్న ఎక్కువ వుండదనే విషయమే కొంత సుఖంగా కనిపిస్తున్నది 6-10 వారాలలోగా కొత్త ధాన్యం బజారులోనికి వస్తుంది. ఆ కొత్త ధాన్యం రాగానే పరిస్థితి చక్కబడుతుంది; కాని ఆహారసమస్య పూర్తిగా పరిష్కరింపబడకపోవచ్చును. ఈ దేశంలో ధాన్యం సేకరించటానికి, విదేశాలనుండి దిగుమతి చేసికోవటానికి మేము చేయగలిగినదంతా చేస్తూనే వున్నాము. కాని ఇదంతా జరిగినా, నవంబరు నెల ప్రారంభమునకు చాల రాష్ట్రములలో ఒక 15 రోజులకు సరిపోయే ధాన్యంకన్నా ఎక్కువ నిలువలు వుండవు; దేశంలో సేకరణ జరుగుతూనే వుంటుంది కాబట్టి, ఆ కొద్దినిలువలతోనే గడపుకోవలసిన అవసరం కలుగకపోవచ్చు. కాని ఆ నెలారంభములో అన్ని రాష్ట్రాలలోను అంతతక్కువ నిలువలువుంటాయి; కొన్ని రాష్ట్రాలలోను అంతకన్న తక్కువనిలువలుంటాయి నవంబరునెల ప్రారంభంగాక పూర్వమే కొన్నిప్రాంతాలలో రేషనింగ్ విధానం భగ్నంకావచ్చు. కాని ఈ కష్టకాలం గడుస్తామని నేనాశిస్తున్నాము. రేషనింగ్ విధానం భగ్నమైపోవటమంటే, కొద్దికు యివ్వవలసినంత రేషన్ యివ్వజాలకపోవటమనే అర్థంగాని, అసలు ధాన్యం దొరకదనిమాత్రం అర్థంకాదు. 8 ఔన్సులకన్న రేషన్ తగ్గింపబడదు. అసలు 8 ఔన్సులరేషన్ చాలీచాలదు. అంతకన్న తగ్గించుటకన్న మీగతి మీరు చూసుకోండని ప్రజలకు చెప్పటంమేలు."

"భారతదేశము నుండి ఆస్ట్రేలియాకు ఒక ఆహారసంఘం అక్టోబరు మూడవవారంలో వెళ్లుచున్నది.

అప్పటికి ఆయన ఆరోగ్యం సరిగా వుంటే ఈ సంఘం డా. రాజేంద్రప్రసాద్ అధ్యక్షతమున వెళ్ళగలదు. ఈ సంఘం సాధించవలసిన దానినిగూర్చి ముచ్చటిస్తూ సంవత్సరమునకు 10 లక్షల టన్నుల గోధుమలచొప్పున ఒక సంవత్సరమైనా ఆస్ట్రేలియానుండి కొనటకు మేము ప్రయత్నిస్తాము. "మాస్కోలోని మన రాయబార కార్యాలయంద్వారా రష్యన్ ప్రభుత్వముతో కూడా ఈ విషయమై సంప్రదించనున్నాము." అని ఆయనచెప్పారు.

భారతదేశంలోని జనాభాలో సగపాలు రేషన్‌పైన ఆధారపడివున్నారు. 6 కోట్లమంది పట్టణములలోని చట్టబద్ధ రేషనింగు ప్రాంతములలోను, 10 కోట్లమంది నిర్ణీత పంపకవిధానముల ప్రాంతములలోను వున్నారు. ఇప్పుడు రేషన్, సగటున 10 ఔన్సులు యివ్వబడుతోంది. ఈ తక్కువ రేషన్‌వలన ప్రజల ఆరోగ్యం బాగా చెడిపోతున్నది. అసలు 12 ఔన్సులరేషన్, చాలనే చాలదు కాని దానిని పండ్లు మొదలైన యితర పుష్టికర ఆహారములతో కలిపి భుజించటంవలన ఆరోగ్యం అంత చెడలేదు.

భారతదేశంలో మామూలుగానే పంటలకాలం తర్వాతనుండు కొంతకొరత వస్తూవుండేది. "కాని 1946 వ సం. చివరలో తక్కువ ధాన్యంనిలువ వుంచబడింది. అందువల్ల ఈ సంవత్సరం తిన్నధాన్యమంతా ఈ సంవత్సరము పండినదే. అదీగాక ఈ సంవత్సరం ఖరీఫ్, రాంచిపంటలు రెండూ దెబ్బతిన్నవి. గోధుమపంట చీడతెగులు పట్టి నాశనమైపోయింది. కాబట్టి నిలువలు చాల త్వరగా తగ్గిపోయి, కొరత కనిపిస్తున్నది. దేశంలో సక్రమసేకరణ విధానము, నిర్ణీత పంపకవిధానము జయప్రదంగా అమలు జరుపుటవలన ఇంతవరకు నెట్టుకురావటానికి వీలైనది. కాని ఇప్పటినుండి, కొత్త పంట వచ్చేవరకు గల ఈమధ్యకాలం చాల గడ్డుగావుంటుంది. అతిత్వరలో పండే ఆహారపదార్థాలు ప్రజలు విరివిగా పండిస్తే, ఈవిషమపరిస్థితి జయప్రదంగా గడుపవచ్చును. ఉదాహరణకు, చిలగడదుంపలు చాల త్వరలో పండుతవి. పుష్టికరమైన ఆహారము; ఎకరమునకు పంట చాల ఎక్కువగా పండుతుంది. అటువంటి పంటలు ఎక్కువగా వేయాలి"

"రానున్న ప్రమాదమును ప్రభుత్వం గుర్తించింది. విదేశాలనుండి వెంటనే ఆహారధాన్యం దిగుమతి చేయటానికి వీలైనన్ని ఏర్పాట్లు చేస్తున్నది. అయినాసరే, రానున్న కొద్దివారాలలో, యిప్పుడున్న నిలువలు, దేశంలో జరిగే సేకరణ, కొరత ప్రాంతాలకు తగినంత ఆహారధాన్యం సమకూర్చలేవు"

"ఇప్పటి అంచనాల ప్రకారం రాష్ట్రములలోను, సంస్థానములలోను సేకరణ జరుగుతూఉంది. విదేశాలనుండి ఆహారపదార్థముల దిగుమతులు అనుకున్న ప్రకారం జరిగితే, ఇప్పటిరేషన్ ప్రకారం నవంబరు 1 వ తేదీన మద్రాసు, బొంబాయి, బీహారు, మైసూరు పశ్చిమబెంగాల్‌లలో రెండు వారాలకు కూడా సరిపోని ఆహారధాన్యాలు, తిరువాన్కూరు, కొచ్చిన్‌లలో రెండువారాలకు సరిపోయిన ఆహారధాన్యాలు నిలువవుంటవి. ఒక్క యు. పి. లో మాత్రంకొద్దిగా ఎక్కువ నిలువలు వున్నవిగాని ఆ రాష్ట్రమునకుకూడ కేంద్రం సహాయపడవలసి వస్తుంది. హైదరాబాద్, మధ్యభారతదేశం, రాజపుటానా సంస్థానాలలో పరిస్థితి యిప్పుడే విషమంగావుంది. దీనికిపైగా, దేశవిభజన, దానివలన గల్గిన మతకలహాలు, జనాభా పరస్పరాల కల్లోలాలలో 65 వేలటన్నుల ఆహారధాన్యాలు ధ్వంసం చేయబడినవి. అందువలన భావల్పూర్, పంజాబ్‌లనుండి రావలసిన అదనపు నిలువలు పూర్తిగా ధ్వంసమైపోయినవి. లక్షలకొలది వస్తున్న కాందిశీకులకు ఆహారం సరఫరా చేయవలసిన బాధ్యత తూర్పుపంజాబు ప్రభుత్వంపై నుండుటవలన ఆ రాష్ట్ర ఆహారధాన్యం నిలువలపై చాలా ఒత్తిడి కలిగింది. అక్టోబరు నెలాఖరుకు ఆ రాష్ట్రంలో చాల తక్కువ ఆహారం నిలువవుంటుందని ఆ రాష్ట్రప్రభుత్వం తెలియజేసింది. 30 వేల టన్నుల ఆహారధాన్యము, 20 వేల టన్నుల గోధుమపిండి ఆ రాష్ట్రానికి వెంటనే కావలెను. లక్షలకొలది ప్రజలు దేశాలు మారిపోతూవుండటంవలన, ఈ ఖరీఫ్‌పంట సరిగా నూర్చేవారు లేకపోవచ్చును; రాబీ పంటలు అన్నిచోట్ల సరిగా నాటబడక పోవచ్చును. ఇందువలన ముందుసంవత్సరపు పరిస్థితికి దెబ్బతగులుతుంది. సెప్టెంబరు 19 వ తేదీవరకు అన్నివిధముల ఆహారధాన్యం దిగుమతి మొత్తం 15,91,800 టన్నులు; ఇందులో గోధుమలు 3,99,800 గోధుమపిండి 90,300 టన్నులు; బియ్యం 3,95,000 టన్నులు, మిగిలినది తదితర ముతకధాన్యం. అక్టోబరునెలలో మొత్తం 2,06 000 టన్నుల ధాన్యం దిగుమతి కావచ్చును. కాని అతి ఖచ్చితముగా దిగుమతులపై మనం ఆధారపడివుండలేము. అక్టోబరు మాసం ఆఖరున, ఒక్క యు. పి. తప్ప తక్కిన రాష్ట్రములలోని కొరత ప్రాంతములకు కొలకు కావలసిన 5,40,000 టన్నులకుగాను 1,00,000 టన్నులు మాత్రమే ఆహారధాన్యం నిలువవుండును. రాష్ట్ర ప్రభుత్వాలు, సంస్థానాలు కలిసి మొత్తం సుమారు 5½ కోట్ల టన్నులలో 55 లక్షల టన్నులు ధాన్యం మాత్రమే సేకరిస్తున్నవి. కొంత ప్రాంతంలోని మన ప్రజలకు ఆహారం సొందుపటకు మన వ్యవసాయదారుల వద్ద ఇంతకన్న బాగా సేకరణ జరగాలి; కాని ఇందుకు ప్రజాసహకారం ఎంతో అవసరం. తమ తమ వ్యక్తిగత స్వలాభాలను దేశక్షేమంకోసం విడనాడుకోటానికి ప్రతివారూ సంసిద్ధంగా వుండాలి. విదేశాలనుండి యెక్కువధాన్యం కొనటానికి మనం చేసిన ప్రయత్నాలు ఫలించలేదు. ఆహారసమస్య ప్రపంచసమస్య; అందులోను కటువైన సమస్య. ఎగుమతి చేయటకు మిగిలే బియ్యం మొత్తం ప్రపంచంలో, యుద్ధానికిపూర్వం 78 లక్షల టన్నులుండేది; 1947 వ సంలో 21,80,000 టన్నులు మాత్రమే వున్నవి"

ప్రముఖ వరిపంట దేశాలగు మూడు దేశాలలోని పరిస్థితులు ఈ క్రింది పట్టికలో చూపబడినవి.

(వేలటన్నులు)	యుద్ధపూర్వం		1946-47 వ సం. లో	
దేశం	ఉత్పత్తి	ఎగుమతి	ఉత్పత్తి	ఎగుమతి
బర్మా	4,980	2,950	3,270	865
ఫ్రెంచి ఇండోచైనా	4,516	1,346	2,145	87
సయాం	3,045	1,376	1,715	420

మిగతా పంటలపరిస్థితికూడా ఏమంత బాగాలేదు. యూరప్, కెనడాలలో పంటలు బాగా పండలేదు, అమెరికాలో మొక్కజొన్నపంట బాగా చెడిపోయింది.

1947-48 వ సం. ఖరీఫ్‌పంట ఏవిధంగా పండినదీ, వాస్తవ పరిస్థితులు కనుగొన్నంగా అంచనావెయ్యటం చాలకష్టం. ఆలస్యంగా వర్షం కురవటంవల్ల కొన్నిచోట్ల, వరదలు రావటంవల్ల కొన్నిచోట్ల పంట మామూలుకన్నా తక్కువగానే పండే సూచనలు కనిపిస్తున్నవి. ఈ మధ్య వర్షాలు కురవటంవలన పరిస్థితి కొంత చక్కబడింది"

"అమెరికాలో అధికారులిచ్చే అంచనాల ప్రకారం మొక్కజొన్న పంట 1946 వ సం. కన్న ఈ సంవత్సరం 10 కోట్ల బుషెలు తక్కువ పండుతుంది కాబట్టి ఎగుమతులలో నూటికి 10 వంతులు తగ్గించబడునని ఆ ప్రభుత్వం యితర ప్రభుత్వాలకు హెచ్చరికపంపింది."

"ఈ సంవత్సరం యూరప్‌లో శీతాకాలం అతి తీవ్రంగా వుండటంవలన గోధుమపంటకు చాలనష్టం కలిగింది. శీతాకాలంలో అతిశీతలంగావుంది, వేసవిలో వర్షంలేకపోవుటవలన బ్రిటన్‌లో పంటలు మామూలుకన్న చాలా తక్కువగా పండుతున్నట్లు తెలుస్తున్నది."

"భారతదేశంలో గత రెండుసంవత్సరాలు పంటలు బాగా పండలేదు ఈ సంవత్సరంపంట బాగాపండి కరువుపోగొట్టే సూచనలు ఏ మాత్రమూ కనిపించటం లేదు. మనదేశంలో పంటలు అధికతరంగా పండినప్పటికీ, యుద్ధపూర్వ ఎగుమతిచేసే దేశాలు మరల అంతమొత్తం ఎగుమతి ప్రారంభించేవరకు మన దేశంలో ఆహారధాన్యాలకొరత తీరే సూచన కన్పించటం లేదు. రాష్ట్రాలు, సంస్థానాలు తమతమ ప్రజలకు సరిపోను ఆహారధాన్యాలు తమ ప్రాంతాలలోనే పండించుకుంటూ, ఇతర ప్రాంతాలపై ఆధారపడకుండా వుండవలసిన సమయం వచ్చింది. ప్రతి ప్రాంతమునకు ఆహార స్వయంపోషకత్వం వుండాలనేదే మన నూతన నినాదం. అది జరిగేవరకూ, కాటకం ఏర్పడకుండా ఉండాలంటే, ఈ కఠిన నిబంధనలు తప్పవు.

భారతప్రభుత్వపు పంచవర్ష ప్రణాళిక ద్వారా సాలీనుకు 40 లక్షల టన్నుల ఆహారధాన్యం ఇప్పటికన్న ఎక్కువగా ఉత్పత్తి జరుగుతుంది—ఇందులో 30 లక్షల టన్నులు బ్రిటిషుఇండియా అని పిలువబడిన ప్రాంతంలోను, 10 లక్షల టన్నులు సంస్థానాలలోను ఇప్పటికన్న ఎక్కువ ఉత్పత్తి జరుగును దేశవిభజనవలన ఈ అంచనాలు సరిచేసుకొనవలసివచ్చును. ప్రస్తుతంపంట నుండి ఆహారధాన్యం పంటలకు మరలించబడిన భూమిలో ఇంకా ఆహార ధాన్యాలే పండిస్తున్నారు.

పాకిస్థాన్‌కు కొన్నినెలలు అక్కడినుంచి ఆహారధాన్యం దిగుమతి చేసుకోగల అవకాశం ఏమైనా ఉన్నదా అని ప్రశ్నించగా డా॥ రాజేంద్రప్రసాద్ సమాధానమిస్తూ, "ఇప్పుడు పరిస్థితి అంతా అల్లకల్లోలంగా ఉన్నది. ప్రశాంతవాతావరణం ఏర్పడిన తరువాత, వారితో ఏర్పాట్లు చేసుకోటానికి ప్రయత్నిస్తాము. 1948 వ సంకు మార్చి నెలాఖరువరకు యథాతథపు ఒడంబడిక ఉండనే ఉన్నది" అన్నాడు.

"మూడునాలుగు సంవత్సరాల్లో మహాపద్రవం రాగలదు"

"ఆహారధాన్యాల సాగు క్రమంగా తగ్గుచున్నది. వ్యాపార, పరిశ్రమలకు అక్కరకు వచ్చేపైరులనే భూస్వాములు ఎక్కువగా పండిస్తున్నారు. ఈ విధంగా తమకు గిట్టుబాటు కానట్టి ఆహార ధాన్యాల సాగును తగ్గిస్తే మూడునాలుగుసంవత్సరాలలో మహోపద్రవం రాగలదు." అని ఆంధ్రకాంగ్రెస్ సంఘాధ్యక్షులు ఆచార్య యన్. జి. రంగాగారు గతబుధవారం కర్నూలుసభలో ఉపన్యసిస్తూ హెచ్చరించారు.

ప్రస్తుతం అమలులోనున్న ధాన్యంధరలనే ఇండియా ప్రభుత్వమువారు అమలు నందుంచే యెడలను మద్రాసు ప్రభుత్వంవారు అవలంబించుచున్న ధాన్యసేకరణ విధానమునే వారు అవలంబించుచుండిన యెడలను యీ ధాన్యం ధరలు పంటదారులకు ఎంతమాత్రమును గిట్టుబడి కాజాలవు. పంటలు పండించే భూస్వాములు క్రమేణ ఆహారధాన్యములను పండించుట తగ్గించుచున్నారు. వ్యాపారపరిశ్రమలకుఅక్కరకు వచ్చేడి పైరులను సాగు చేయుటకు పూనుకొనుచున్నారు. ఈవిధముగా తమకు గిట్టుబడి కానట్టి ఆహారధాన్యములసాగుబడిని తగ్గించేయెడల మూడు లేక 4 సంవత్సరాలలో యీ రాష్ట్రమునకు చాలా ఘోరమైన ధాన్యం కరవుఏర్పడి మహోపద్రవము సంభవింపగలదు.

దేశానికి రైతులు వెన్నెముకవంటివారు. కాని, వారికి ప్రోత్సాహకరమైన ధాన్యం ధరలను గవర్నమెంటు నిర్ణయించుట లేదు అంతేకాదు. రైతుల విషయములో కొన్ని నిర్బంధపద్ధతులను కూడా అవలంబించుచున్నారు. ఇటీవల మద్రాసు ప్రభుత్వ ప్రధానియగు రామస్వామి రెడ్డిగారు చేసిన ప్రసంగము నుబట్టి యీ నూతన ధాన్యసేకరణోద్యోగులు అవలంబించుచున్న జులుము పద్ధతులను బట్టియున్నా ఆహారధాన్యములను సాగుచేసే భూస్వాములు చాలా నిరుత్సాహము చెందుచున్నారు. అయినప్పటికీ రైతులు అంతా ఓపికతో భరించుచున్నారు. గవర్నమెంటు ఉద్యోగులవలె సమ్మెలు చేస్తామని బెదరించుటలేదు.

ఇటీవల మద్రాసులో ఆహారవ్యవహార మహాసభ యొకటి సమావేశపరచబడెను. ఒక సలహా మండలి ఏర్పాటు చేయబడెను. రాష్ట్రములోని కొనుగోలు దారులు యీ ఆహారసభవారితో ఏవిధమైన సంబంధ ప్రశక్తిని లేకుండా దానిని బహిష్కరించవలెను. ఆసభానిర్ణయములను శిరసావహింపరాదు. పంటపండించేవారికి గిట్టుబాటుగా ధాన్యం ధరలను పెంచవలయునని కొరుచు కొనుగోలుదారులే ప్రభుత్వమువారిని ఒత్తిడి చేయవలెను. ధాన్యానికి గవర్నమెంటు నిర్ణయించిన వెలకు మూడురెట్లు ధరకు బాకు మార్కెట్టులో ధాన్యం అమ్మబడుచున్నది కనుక పండించే రైతుకు హెచ్చుధర కావలసియున్నదని అందువలన విడిచేమకొగలదు. వ్యాపారపరిశ్రమలకు అక్కరకువచ్చేడి పంటలు రైతుకు ఎంత గిట్టుబాటుగా ఉన్నవో ఆహారధాన్యం పంటకూడా అంత గిట్టుబాటుగా ఉండేటట్టుగా ధాన్యముల ధరలను నిర్ణయించాలి. బస్తీలలో ఉద్యోగాలు నవుకరీలుచేసే జీవించేవారికి హెచ్చుధరల గిరాకిబత్తెములు యివ్వబడుచున్నవి. కనుక బస్తీలలోనివారు హెచ్చుధరయిచ్చి ధాన్యం కొనుక్కొనుటకు ఎట్టి అభ్యంతరము ఉండజాలదు.

కాని ప్రస్తుతము రాష్ట్రమునందటను కాటకము సంభవించునట్లుగా వున్నది. అందువల్ల రైతులు భూస్వాములు ఎలాగైనను నడుముకట్టుకొని తమ శక్తికొలది వీలైనంత ధాన్యమును సర్కారుకు సప్లయి చేయవలెనని విజ్ఞాపించుచున్నాను.

దేశంలో ఆహారపరిస్థితిని గురించీ, అక్టోబరుమాసంలో ఆహార ప్రాంతాలకు [illegible] గురించీ [illegible] మాసం 21 వ తారీఖున భారత ప్రభుత్వంవారు [illegible] పంపిన చిత్రం. [illegible] ఆహారశాఖా [illegible] ఎన్. ఎన్. [illegible] స్థానంలో ఉన్నారు.

ప్రసిద్ధ కథారచయిత హెన్రీ

తపాల పోర్టరు బ్యాంకుడిప్యూగం మాసేని జూస్టన్‌లో పోస్టు అనేష్యూకలో చేరి దాదాపు ౧౨ సంవత్సరం పనిచేశాడు. అప్పుడప్పుడే అయనను పత్రికారచయితగా మంచి పేరు ప్రతిష్ఠలు వస్తున్నాయి కాని దురదృష్టవశాత్తూ వెనకటి బ్యాంకువారు ఆయనమీద కేసు పెట్టారు. ఆయన వెంటనే అక్కడ్నుంచి మధ్య అమెరికాకు పారిపోయాడు. ... వెంటనే రమ్మంటే రాలేదు. ఆమె ఇప్పటికే క్షయవ్యాధి తీవ్రమయి అతర్వాత కొన్ని రోజుల్లోనే మరణించింది.

కాని 1898 లో విచారణ జరిగింది. ఆయనకు శిక్షవేశారు. కాని ఆనాటి న్యాయాధిపతే కొన్ని సంవత్సరాలైన తర్వాత అసలు సంగతి తెలుసుకొని ఇల్లా అన్నాడు "ఓ హెన్రీ పూర్తిగా నిర్దోషి. అప్పుడు నాకీసంగతి తెలిస్తే ఆ తీర్పు ఇచ్చేవాణ్ణికాను. నిజానికి హెన్రీ దోషికాడు. అందు చేత నాను చెయ్యని నేరానికి శిక్షఅనుభవించిన అవమాన ... చాలా చేసిన వ్యక్తి."

జైలులో నుంచి బయటకు వచ్చేటప్పటికి ఆయనకు 40 ఏళ్లు. అప్పటినుంచే ఆయన గొప్ప కథానికా రచయిత అయ్యాడు. ఓ హెన్రీఅన్న మారుపేరుకూడా జైలుకాపలాదార్ల నాయకుని పేరుతో సృష్టించుకున్నాడు.

ఓ హెన్రీ కథానికలు వ్రాయగలడేగాని నాటకం వ్రాయలేడు. ఒకసారి ఆయన కథనే ఒకటినాటకంగా ... ఒక ప్రముఖ కర్తఅడిగాడు. ఆయన వ్రాసిందిఏమీ బాగుండ లేదు. అందుచేత నాటకపు హక్కులను ౬00 డాలర్లకు కొని ఆ ప్రదర్శకుడు మరొకరిచేత వ్రాయించుకొన్నాడు. ఆ నాటకానికి లక్ష డాలర్లు ముట్టాయి. ఏమిఎయ్యా! ఇంతతక్కువకుహక్కులమ్ముకొన్నావు చేసు నష్టంకాదా? అని అడిగితే ఏమీలేదు ... మూలంగా ఒక నాటకరచయిత అంతడబ్బు సంపాదించు కోగలిగాడంటే నాకెంతో సంతోషముగా ఉన్నది" అన్నాడు ఓ హెన్రీ.

అదీఆయనతత్వం. జైలులోనుంచి బయటికి వచ్చాక ఆయన విరివిగా కథలువ్రాశాడు. కథలమూలంగానే ఆయన ఆరోగ్యంకూడా చెడిపోయింది. అయినా లెక్కచెయ్యకుండా వ్రాసేవాడు. చివరకు న్యూయార్కులో న్యూమోనియావచ్చి 47 వ ఏట మరణించాడు.

... ఉపన్యాసంలో ... ఆయనకే వచ్చింది. ... ఒక వ్యక్తిని అధికారులు అరెస్టు చేస్తారు. ... తప్పుచేసిన భయంతో ఆ వ్యక్తి ... ఆ సెలలో ఒక గుడిసె కనిపిస్తుంది. అందులో ... తన ప్రియమైన ... ఏదోపొరపాటు జరిగింది. ఈ విచారణ, ఈ నిర్బంధం, ఈ శిక్ష అన్నీ ... అతడు తనభార్యను కౌగిలించుకొని చిన్నను ముద్దాడుతాడు. ... యాథార్థ్యం ... వార్డెన్ ... పాపం ఆ వ్యక్తి ... అంతా అబద్ధమే. ఈ కథలో ... మరణించబోతుంటాడు. హెన్రీ తన్నుతానే ... ఇందులో ... కథాశిల్పం ... అల్లానే ఉన్నది.

ఒక్కవాక్యంలో చెప్పాలంటే ఓ హెన్రీ గొప్పతనం యావత్తూ ప్రతిభలోనే ఉన్నది శిల్పంలో కాదు.

త్రిపురాకాంగ్రెసు గౌరవార్థం సైనిక శిక్షణాలయం

జబ్బల్‌పూర్ 1939లో సుభాస్‌చంద్రబోసు అధ్యక్షతన జరిగిన త్రిపురాకాంగ్రెసు సమావేశ గౌరవార్థం మధ్యరాష్ట్ర ప్రభుత్వం ఒక సైనిక శిక్షణాలయం ... నిర్ణయించింది. జబ్బల్‌పూర్ సమీపంలో తిల్వారా ఘాట్ వద్ద జరుగగా కాంగ్రెస్ సమావేశం జరిగిన స్థలంలోనే ఈ శిక్షణాలయం స్థాపిస్తారని తెలుస్తున్నది.

డోళ్ల చర్మం కరువు

లండన్, సెప్టెంబర్ ... వాద్యగాళ్ల డోళ్లకు పెద్దపులి, చిఱుతపులి చర్మం బొత్తిగా లభ్యం కావడం లేదని సైనిక కార్యదర్శి టైమ్సుపత్రికకు వ్రాస్తూ ఇండియానుంచి వచ్చేవారు తమవెంట చర్మాలు తెచ్చినట్లయితే సైనిక కేంద్రానికి ఇవ్వవలసిందని సూచించాడు.



జెమినీవారి 'మిస్ మాలిని' ఫిలింలో ఒక ... దృశ్యం

నగరంలో సినిమాలు

క్రౌన్—'గొల్లభామ' (తెలుగు)
కినిమా సెంట్రల్—'బాలనాగమ్మ' ,,
బ్రాడ్వే—'శ్రీ మురుగన్' (తమిళం)
ప్రభాత్—'విద్యాపతి' (తమిళం)
సరస్వతి—'మైత్రేయి' (తమిళం)
సాగర్—'వైల్యూ' (తమిళం)
స్టార్—'మిస్ మాలిని' (తమిళం)
వెల్లింగ్టన్—'ఉమర్ ఖయ్యాం' (హిందీ)
సెలెక్టు—'ఖాన్‌దాన్' (హిందీ)
Casino—'You're in the Army Now'
Midland—'The Plainsman'
Minerva—'The Kid from Brooklyn'
New Elphinstone—'Tarzan and the Huntress'
New Globe—'Les Miserables'
Roxy—'Son of Lassie'

చూడ సొంపైన ఫిలిం "మిస్ మాలిని"

నిర్మాతలు-జెమినీపిక్చర్స్. నిర్మాణ నిర్వాహకుడు-శ్రీ కె రామునాథ్. దర్శకుడు, మాటల పాటల రచయిత శ్రీ కొత్తమంగళం సుబ్బు. కథకుడు శ్రీ ఆర్ నారాయణ్. సంగీతాదర్శకుడు-శ్రీ ఎస్ రాజేశ్వరరావు. కళాదర్శకుడు-శ్రీ ఎం ఎస్ శేఖర్. నటులు-కొత్తమంగళం సుబ్బు, ఎల్ నారాయణరావు, ఎస్ సీతారామన్, పుష్పవల్లి, సుందరీబాయి, ... ముఖ్యపాత్రలు. ... గ్రాహకుడు-శ్రీ ఎం నటరాజన్. శబ్దగ్రాహకుడు-శ్రీ కె ఆర్. రామస్వామి. విడుదల 26-9-47.

మాటలు, నడిచేకథా, పలురకాల మానవప్రవృత్తుల ప్రతిబింబించే పాత్ర సృష్టీ, ... అర్థవంతమైన సంభాషణలూ, సరసమైన సంగీతం, ... కళాత్మకమైన హాస్యం రమ్యమైన రంగాలం కరణా-వీటి ప్రావు మిస్ మాలిని ఫిలిం ...

...

అయి, ఫిలిం నిర్మాత, నిర్వాహకుడూ, దర్శకుడూ ... ఫిలిం ... మొదటి ... కథాగమనాన్ని చాలా ...

... నటులలో మొట్టమొదట ...

బ్రిటిష్ స్టూడియోలో భారత చిత్రనిర్మాణం

భారత సినీతారల్లో ప్రసిద్ధికెక్కిన శ్రీమతి జమునాదేవి బ్రిటిషు కొలంబియా కంపెనీవారు 'ది ఫస్టు జంటిల్మెన్' అనే ఫిల్మును తయారుచేస్తుండగా వారి స్టూడియోను చూడడానికి వెళ్ళింది. అమెరికా థియేటర్, చలనచిత్రనిర్మాతా, ప్రదర్శకుడూ అయిన ... ఆమె వెంట ఉన్నాడు.

చక్కని సినిమా తీయడానికి తగిన సౌకర్యాలు భారతదేశంలో లేకపోవడంవల్ల నటీ నటులను ... బ్రిటిషుస్టూడియోలకు తీసుకు వెళ్లవచ్చునని వీరు ఆశిస్తున్నారు.

ఫస్ట్ జంటిల్మన్ అనే హాలుపేరు సినిమా 19 వ శతాబ్దపు ఇంగ్లాండు జీవితంలో ... సెట్టింగులు మొదలైనవి చూసి శ్రీమతి జమునాదేవి నడగగా ఆమె 'ఈ సుందరమైన గృహాలు బాగున్నాయి,' అని సమాధానమిచ్చింది.

బ్రిటను సినిమాలు

బ్రిటను కేవలం సినిమాలు చూడడానికి ... సంవత్సరానికి ...

... సామాన్య గృహ ...

నిగ్రోనటించిన ఫిలుము

...

...

సినిమా కథలు?

...

ఎం. అండ్ ఎస్. ఎం. రైల్వే.

ఉప్పు, ఎండుమిర్చి, ధనియాలు, చింతపండు సప్లైచేయుటకు టెండరు

ఎం అండ్ ఎస్ ఎం రైల్వే గ్రెయిన్‌షాపులకు 1947 అక్టోబరు, నవంబరు నెలలలో ఉప్పు, ఎండుమిర్చి, ధనియాలు, చింతపండు సప్లైచేయుటకు దిగువ చెప్పబడినంగా సూపర్‌స్క్రైబ్ చేసి, సీల్డు కవర్లలో ప్రత్యేక టెండర్లు డిప్యూటీ జనరల్ మానేజరు (గ్రెయిన్ షాప్సు) వారికి 8-10-1947 తేదీ సాయంత్రం 3 గంటలలోపుగా పంపవలెను.

కావలసిన మొత్తం ఎగువ క్రింద చూపబడినది

సరకు	కావలసిన మొత్తము	చెల్లించవలసిన ధరావతు సొమ్ము	టెండరుపై కవరుమీద వ్రాయవలసినది
ఉప్పు	20,000 ఇంపీరియల్ మణుగులు	రు 500/-	GS/OR/307/V
ఎండుమిర్చి	5000 ,,	రు 2,000/-	GS/OR/54/VI
ధనియాలు	180 టన్నులు	రు 1,000/-	GS/OR/81
చింతపండు	8,000 ఇంపీరియల్ మణుగులు	రు 1,200/-	GS/OR/53/VI

ప్రతి సరకుకు టెండర్లు ... ఫారం కాపీ ఖరీదు రు 1/- ... రైల్వే పే-మాస్టర్ అండ్ కాషియర్ గారికి చెల్లించవలెను. టెండరు ఫారము ఖరీదు క్రింద సంపు మనీఆర్డర్లుగాని పోస్టల్ ఆర్డర్లుగాని, ఈ రైల్వే పే-మాస్టర్ అండ్ కాషియర్ గారి ఆఫీసుకు పంపవలెను.

టెండరు ఫారమ్ల ఖరీదు క్రింద చెల్లించిన సొమ్మును పే-మాస్టర్ అండ్ కాషియర్ గారివల్ల ఇవ్వబడే రశీదును పెరంబూరులోని ఆఫీసులో చూపించి, సప్లయికి సంబంధించిన షరతులు నిబంధనలతో సహా టెండరు ఫారములను పొందవచ్చును. టెండరు ఫారము ఒకరిది మరొకరు మార్చుకొనరాదు. దానిఖరీదు వాపసుచేయబడదు.

Madras 28-9-47 — DY GENERAL MANAGER (Grain Shops)

దోషరహితమైన దంతములకు

కాపు మెరిగినంతవరకు దంతనాశక అమ్లము లను సరిచేయు వాటిలో మిక్కిలి శ్రేష్ఠమైనది మిల్క్ ఆఫ్ మగ్నీషియా. ... మిల్క్ ఆఫ్ మగ్నీషియా 75% కు పైన ఉన్నది ... దంతములకు ... పరిశుభ్రపరచి ... చిగుళ్లను ... మిల్క్ ఆఫ్ మగ్నీషియా ఉన్నది గనుక ...

Phillips' Milk of Magnesia Tooth Paste

ఎల్లప్పుడు ... వంద్రలు ... కావాలిసిన ...

గవర్నమెంట్ ఆఫ్ ఇండియా డిస్పోజల్సు

టెండరు నోటీసు

మోటారు లాంచీలు కొని తీసుకునిపోవుటకు డబుల్ కవర్లలో సీల్డు టెండర్లు కోరబడుచున్నవి —

(1) "శ్రీమతి" - మోటారులాంచి కొయ్యహల్ 80' × 6'9" 80 మంది ప్రయాణీకులకు వసతిసౌకర్యముగలదు. కెర్సిన్ పెట్/పారఫిన్, 2 సిలిండరు 7 హార్స్ పి. ఇంజను 1

(2) "సార్బిల్" - మోటారులాంచి కొయ్యహల్ 22' × 6' 8 మంది ప్రయాణీకులకు వసతిసౌకర్యముగలదు. కెర్సిన్ పెట్/పారఫిన్ 2 సిలిండరు 7 హార్స్ పి ఇంజను 1

రిజర్వుధర ఒక్కొక్కటి రు 2000/-

వాటర్ ట్రాన్సుపోర్టు కంపెని, ఆర్ ఐ ఎ బిల్డింగ్సు విల్లింగ్డన్ ఐలాండ్, కొచ్చిన్ వద్ద ఉన్నవి.

పైన వ్రాయవలసినది	టెండరు నెం RCM/2811/కొచ్చిన్
చేరవలసిన ఆఖరు తారీఖు	20-10-47 తేది సాయంత్రం 4 గంటలు
టెండర్లు బహిరంగముగా తెరచు తేదీ	21-10-47 తేదీ ఉదయం 11 గంటలు

ఆఫరు రిజర్వుధరకన్న తక్కువగా ఉండకూడదు. 19-11-47 తేది వరకు అంగీకారము కొరకు ఆఫర్లు తెరిచి ఉంచబడును.

ధరావతు సైకము	టెండరు విలువలో 10% కు తక్కువగాని మొత్తము ఇంపీరియల్ బ్యాంకు/రిజర్వుబ్యాంకు/గవర్నమెంటు ట్రెజరీలో రీజియనల్ కమిషనర్ (డిస్పోజల్సు) మద్రాసువారిపేర డిపాజిట్ చేసి, ఆ చలానా లేక రశీదు టెండరుతో జతపరుపవలెను

అమ్మకము ఫారం Con. 117 లోని షరతుల ననుసరించి జరుగును. అది అన్ని డిస్పోజల్సు ఆఫీసులలోను చూడవచ్చును.


క్వాంటిటీలెక్కలు, టెండరుదారులకు ... సీల్ కండిషన్సు వగైరా ... టెండరు ఫారములు, రెండు టెండరు ఫారములకు 1కి రు ... రీజనల్ కమిషనర్ (డిస్పోజల్సు) మద్రాసు కి చెల్లించినచో ...

... టెండరు ఫారం ఒకరిది యింకొకరికి మార్చుకొనరాదు.

ఈ ఆఫీసుకు దరఖాస్తుచేసి స్టోరులను చూచుటకు పర్మిట్లు పొందవచ్చును.

టెండరుదారుల సమక్షమున 21-10-47 ది ఉదయం 11 గంటలకు టెండర్లు తెరవబడును.

రీజియనల్ కమిషనర్ (డిస్పోజల్సు) సదరన్ సర్కిల్
యునైటెడ్ ఇండియా లైఫ్ బిల్డింగ్సు, ఎస్‌ప్లనేడ్, మద్రాసు



ఫ్యాక్టరీ ... కాన్‌టీన్ ... టీ ...

వార్మామీటరు ...

... టీ ...

లిప్టన్స్ అంటే అర్థం మంచిటీ

ప్రకటన

బెజవాడ సబ్ కోర్టులో

S. C. 9/1939. E. P. 90/1946.

వాది: కంగ [illegible] శివప్పయ్య.

ప్రతివాదులు (1) రావులపాటి మాధవరావు, (2) యీ రామమోహనరావు సాకిన్ [illegible], కంథం తాలూకా, [illegible].

వాదికి 1 & 2 ప్రతివాదులు ఏల్లి రావలసిన పై డిక్రీ బాకీకిగాను ప్రతివాదులకు స్థిరాస్తి మీద జప్తుగోరుతూ సిమ్మట జప్తు ఆస్తిని వేలం వేయించవలసిన దిగా పై నెంబరులో E. P. 90 of 1946 రున వారంటు దరఖాస్తు దాఖలు చేయగా 1-2 ప్రతివాదులకు డిక్రీ అమలు నోటీసుల నిమిత్తము 8-10-1947 తేదికి కోర్టువారు వాయిదా వేసినారు. గాన సదరు వాయిదా రోజున 1-2 ప్రతివాదులు పై కోర్టువారి యెదుట పగలు 11 గంటలకు హాజరై మనవి చేసుకోవలెను. లేనియెడల పరోక్షముగా తీర్మానించబడునని యిందుమూలముగా తెలియచేయడమయినది

కోలవెన్ను సత్యనారాయణ, డిక్రీ హోల్డరు తరపు అడ్వొకేటు

ప్రకటన

సెంట్రల్ న్యూస్ ఆర్గనైజేషన్, ఆల్ ఇండియా రేడియో, న్యూఢిల్లి వారికి తెలుగు, అరవము న్యూస్ రీడర్లు కావలయును.

అర్హత ననుసరించి నెల 1-కి రు 200/- మొదలు రు. 300/- వరకు (అన్నియు కలుపుకొని), ప్రత్యేక పరిస్థితులలో ఇంకను ఎక్కువగాను జీతమీయబడును. ఉద్యోగము రెన్యూయబుల్ కంట్రాక్టుల పద్ధతిమీద నుండును. స్త్రీలుకూడా దరఖాస్తు చేయవచ్చును. ఢిల్లి, మద్రాస్ తిరుచిరాపల్లి స్టేషనులలో ముందు నిర్ణయింపబడే తేదీలలో, అభ్యర్థులు జరిగును ఈ మాదిరి [illegible] దరఖాస్తుదారులు స్వంతఖర్చుపై ప్రయాణము చేయవలసియుండును. దిగువ వివరములను తెల్పుతూ యీ ప్రకటన వెలువడిన 3 వారములలోగా "డైరెక్టర్ ఆఫ్ న్యూస్ అండ్ ఎక్స్టర్నల్ సర్వీసెస్, ఆల్ ఇండియా రేడియో న్యూఢిల్లి" వారికి దరఖాస్తు చేయవలెను.

1. వయస్సు
2. జాతి (Sex).
3. విద్యా విషయిక అర్హతలు, మరేవి ఉపయోగించే అనుభవము
4. మీరు ఏ భాషల ద్వారా పనిచేయగలుగుచున్నారు?
5. ఆ [illegible] మీరు ఎక్కడెవరు రావల్సివున్నారు?
6. ప్రస్తుతపు ఉద్యోగము.
7. నియమింపబడితే, మీరు ఎంత వేగముగా పనిలో చేరగలరు?

మద్రాసు అసెంబ్లీ

సప్లిమెంటరీ డిమాండ్లపై చర్చ

చెన్నపట్నం, సెప్టెంబరు 26.

నిన్న భోజనానంతరం ఆహార మంత్రి రాజన్ గారు మాట్లాడుతూ నిన్నటి రోజు సాయంత్రం ఆహారచర్చ సందర్భంలో కంపచోడవరం నందు తినుటకు ఆహారం లేకుండా 14 మంది వ్యక్తులు చనిపోయినట్లు ఒకరిద్దరు సభ్యులు తెలిపినందున ప్రభుత్వంవారు యథార్థ సమాచారం తెలుసుకొన వలసిన దానికి గోదావరిజిల్లా కలెక్టరును తిరిగి టెలిఫోనుద్వారా అడిగినారనియు, ఆవ్యక్తులలో ఒకతనుమాత్రం సజీవుడై యున్నట్లును, తతిమవారు డయా, సంజు, విరేచనాలు, మలేరియా మున్నగు వ్యాధులవలనను యిద్దరు స్త్రీలు ప్రసవానంతరమును చనిపోయిరని జిల్లాకలెక్టరు సమాచారం యిపుడు తెలిపినాడని యిపుడు ప్రకటించిరి.

శ్రీ వెన్నెలకంటి రాఘవయ్యగారు ఈ విషయంగా విన్నవించిరి. "నిన్నటి రోజున ప్రభుత్వం వారు రంపచోడవరంలో తిన ఆహారం లేకుండా వ్యక్తులు మరణించినవార్త పరికాదని చెప్పియుండిరి. కాని యీదినం డయా, సంజు, విరేచనాలు మున్నగు సహజ కారణాలవల్ల చనిపోయినసంగతి నిజమేనని ఒప్పుకొనుచున్నారు. ఈ మరణాలు ఏ కారణాలవల్ల జరిగియున్నప్పటికీ వారికి ఆహారం లేకపోవడం కారణమైనా యీ మరణాలకు కారణ మైనదా యనే విషయం ప్రభుత్వం విచారణచేసి అట్టివి యికమీద జరుగకుండునట్లు జాగ్రత్తపడుట అవసరముకదా?"

"అది వట్టికల్పన"

డా॥ రాజన్ గారు బదులుచెప్పుతూ తినటానికి లేక ఎవరైనా చనిపోయినారా యని మాత్రం నిన్న కలెక్టరును అడిగినందున అట్టి మరణాలేమీ సంభవించలేదని తెలిపినారనియు, ఆహారచర్చ నిమిత్తమే యీ వార్త కల్పింపబడెనని తాను అనుకొనుచున్నట్లు పలికిరి.

నీటిపారుదల డిమాండుపై చర్చను ప్రారంభిస్తూ, రొక్కం రామమూర్తిగారు "నీటివసతులు చక్కబరచటానికి కాంగ్రెసు ప్రభుత్వం ఏమీ చెయ్యలేదు రైతుల్ని మటుకు బాధించి అసంతృప్తుల్ని సంపాదిస్తున్నారు. పంటలకు నీటిని సౌకర్యాలు కలిగించటం అవసరం. పెద్ద పెద్ద నదులపై ఏవో నిర్మిద్దామనే ప్రభుత్వం ఆలోచిస్తోంది. ఇది కొన్ని ఏళ్లకుగాని ఫలితానికి రాదు. వెంటనే ప్రజలకు పనికొచ్చేవి ఏవీ నిర్మింపబడటంలేదు. విశాఖపట్నం జిల్లాలో, సరిగా, నీటిపారుదల సౌకర్యాలు చేస్తే, చక్కటి వ్యవసాయకమైన జిల్లాగా మారుతుంది. విశాఖజిల్లాలో చిన్న నదులు చాలా ఉన్నాయి. వీటి ప్రాముఖ్యతను వెంటనే ప్రభుత్వం గుర్తించాలి.

మాతృభాషలో మాట్లాడరాదా?

తెలుగులోనే మాట్లాడ నిశ్చయించాను. విశాఖలో ఒక్కటిగా [illegible] ప్రాజెక్టు నిర్మించాలని ఒకప్పుడు ప్లానువేయటం తప్ప మాజిల్లాకు ఏ వసతులూ కల్పింపబడలేదు. మాకున్న చిన్ననదులకు ప్రాజెక్టులను నిర్మిస్తే, రాష్ట్రానికంతా ఆహారాన్ని సప్లయి చేయగలదు. కాని ప్రభుత్వపు బడ్జెట్‌లో ఈ విషయమేమీ లేదు.

శ్రీయుతులు రామమూర్తి, రామస్వామి గారలు తెలుగులో మాట్లాడిరి. స్పీకరు వారిని ఇంగ్లీషున మాటలాడకోరెను. వారు తెలుగులోనే మాటలాడిరి ఇంతలో పళని స్వామిగౌండర్ గారు తమిళములో మాటలాడ ప్రారంభించిరి. స్పీకర్ వారిని ఇంగ్లీషులో మాటలాడ ఆజ్ఞాపించిరి.

శ్రీ అన్నాప్రగడ కామేశ్వరరావు: మాతృభాషలో మాటలాడినవారి ఉపన్యాసములను, ఇంగ్లీషులోని కనువాదం చేయించెదమని స్పీకర్ లోగడ చెప్పినారు. అలాంటిదని ఏదీ జరగలేదు.

స్పీకర్: (నవ్వి ఊరకున్నారు)

శ్రీ కామేశ్వరరావు: నేను నా మాతృభాషలోనే మాట్లాడుతాను

డా॥ సుబ్బరాయన్: స్పీకర్. పళనిస్వామి గౌండర్ ను ఇంగ్లీషులో మాట్లాడమన్నారు మీరు.

శ్రీ కామేశ్వరరావు: ఆగష్టు 15 తారీఖు తర్వాత పరిస్థితులు మారిపోయినాయి

శ్రీ కామేశ్వరరావు: సరే — నేను ఇంగ్లీషులోనే మాట్లాడుతాను. ప్రభుత్వపు కార్యక్రమాన్ని నేను విమర్శించబోతాను. మున్నూరు [illegible] ప్రాజెక్టుగను [illegible] ఎకరాలు [illegible], అనేక [illegible] జరుగుతోంది [illegible] ప్రతి [illegible] జరుగుతోంది వెంటనే [illegible] కాని ప్రభుత్వం [illegible] పెట్టి, నీటిని సక్రమంగా ఉపయోగించు [illegible], [illegible] యాత్రలని కోరుచున్నాను" అని చెప్పిరి.

శ్రీ [illegible] [illegible] లభించని కారణమున అధికాహారోత్పత్తి జరుగకున్నదనిరి.

శ్రీ గరిమెళ్ల కుమారస్వామిగారు మన రాజధానిలో వ్యవసాయానికి నీటిపారుదల వసతులు వృద్ధిచేస్తేనే మనము యెక్కువ ఆహారమును పండించవీలగుననియు, ప్రభుత్వంవారు అన్ని జిల్లాలలో యిరిగేషను ప్రాజెక్టులను పరిశీలించి అమలులో పెట్టవలెననియు కోరిరి.

శ్రీ కామేశ్వరరావు, శ్రీ వడ్లమూడి చెట్టి గార్లుకూడా సప్లిమెంటరీ డిమాండును బలపరచిరి.

వీరన్న పడాలుగారు, ప్రభుత్వంవారే [illegible] తీసుకొని మరమ్మతుచేయించి, పంటలు ఎక్కువపండేటట్లు చేయాలని కోరిరి.

నాగప్పగారు, తిరుచనాపల్లి జిల్లాలో మట్టూరు మరమ్మత్తునకై యింత ఆలశ్యం ఎందుకయింది, ప్రధాని చెప్పినట్లు ఓరిస్సా గలకొరత ఎందుకువచ్చిందని అడిగిరి. ఇరిగేషను పనులకు మరమ్మత్తులన్ని త్వరగ చేయించాలని కోరుతూ వివరించిరి.

ఇస్మేలు గారు, మదరాసు నగరవాసులు ఎక్కువ పన్నులు చెల్లిస్తున్నందున, గ్రామాలనుండి తెచ్చి యిక్కడ ఖర్చుచేస్తున్నందున విచారింపరాదు. మదరాసులో వరదలు నివారణకు ప్రభుత్వంవారు చేస్తున్న పని చాలదు. జె. గో. రెడ్డి గారు — మదరాసు టి యీ యేడుకి సంబంధించిన అత్యవసర స్కీము. ఇన్కం — సహాయ వృద్ధి కార్యక్రమంలో మాకులను త్రవ్వించుట ఎక్కువ చేయించాలనిరి. రాజారాం నాయుడుగారు గ్రాంటుని బలపరచిరి.

బుడమేరు, నక్కలేను బాగుచెయ్యాలి

శ్రీ అల్లూరి సత్యనారాయణ రాజుగారిట్లు చెప్పిరి: "ఎప్పుడు ఏ ప్రజామంత్రి తిరగనటువంటి ప్రాంతాలకు భక్తవత్సలం గారిని తీసుకువెళ్ళి గొంతేరుకాలవ నక్కలేరు మున్నగునవి చూచారు. ముసుగు కాల్వలవల్ల ఎన్నో వేల ఎకరాలపంట నాశనమౌతోంది. కొద్దిమొత్తాలు వెచ్చిస్తే కొజనక్కలేరు, గొంతేరు, ముగలుగు కాల్వలను బాగుచేస్తే అనేక వేల బస్తాల ధాన్యాన్ని సంపాయించుకోవచ్చు. ఉప్పుటేరు, బుడమేరు గూడా మంత్రిగారు చూశారు. రామపాదసాగరంవంటి వాట్ల విషయమై పనిచేస్తూ ఇటువంటి చిన్న చిన్న స్కీములకు ఈ బడ్జెటులో మంజూరుచేస్తూ పనియాని చెయ్యవలెనని కోరిరి. కానూరుప్రాంత ము ను గూడా ముంపునుండి కాపాడవలెననిరి.

పొన్నస్వామి గౌండర్ గారు నీటి పారుదల డిమాండును బలపరచుమా మాట్లాడిరి.

మంత్రిగారి సమాధానం

పబ్లిక్ వర్క్సు మంత్రి భక్తవత్సలంగారు సమాధానమిచ్చుచూ 5 విషయములలో ఒక్కదానికి తప్ప మిగతావాటికి ఆక్షేపణ చెప్పవలసిన దేమియు లేదనిరి. మద్రాసును వరదలనుంచి రక్షించుటకు చేసిన మొత్తమునకు నాగప్పగారు ఆక్షేపించిరనియు, ప్రతివారు హెచ్చు మొత్తమును వచ్చించి హెచ్చు ప్రాజెక్టులు కావలెనని కోరుచున్నారనియు చెప్పిరి. ఓవర్సీరు కోర్సును క్రొత్తగా ప్రారంభించుచున్నామనియు, 100 మందికి 2½ ఏండ్లు తర్ఫీదు నివ్వగలమనిరి ఎల్. ఎస్. ఎల్. సి. లు తగినంతమంది ఈ దీనికి రావచ్చును. వస్యాభివృద్ధికి ప్రభుత్వమున కొక కార్యక్రమమున్నదని తెలుపుతూ ప్రభుత్వమువారు ఎన్నికోట్లు వచ్చించినదీ ఎన్ని యోగ్యాలపై పట హెచ్చినదీ వివరించిరి. 5 కోట్లు వచ్చించి 2½ లక్షల ఎకరములు సాగునకు తెచ్చితి మనిరి. 47-48 సం॥మునకు 133 స్కీములు ఉన్నవనిరి 48-49 మొదలు 1952-53 వరకు స్కీములు రెడీచేయబడుచున్నవనిరి జమీందారీలలో రద్దయిన తర్వాత జమీందారీ కాల్వలసమస్య పరిష్కారమగుననియు, కలెక్టర్లను ఈలోపల తమచర్య తీసుకొనవలెనని కోరుచున్నామనిరి. బుడమేరు గొంతేరు స్కీములుగూర్చి తీవ్రముగా ఆలోచింపబడుచున్నది. పెన్నేరు కుడికాలువ ప్రాజెక్టు పనిపూనుట జరుగును. ఇన్నవి సప్లిమెంటరీ బడ్జెటులో విన్యాసము చేసినాము. మేటూరు ప్రాజెక్టు ఇన్వెస్టిగేషను జరుగుచున్నది. గండికోట ప్రాజెక్టు [illegible] అని తీసుకొనవచ్చును. తుంగభద్ర ప్రాజెక్టు పనిప్రారంభింపబడును. కంబలమ్మ ప్రాజెక్టు గూడా [illegible] నివలేదు. గోదావరి జిల్లాలకు [illegible] చేయబడలేదు. చెరువుల మరమ్మతు కార్యక్రమమును ఎక్కువగా చేయుచున్నాము. చిన్న ప్రాజెక్టులకు పెద్ద ప్రాజెక్టులను విరోధము లేదు. రామపాద సాగరం [illegible] గుర్తిస్తున్నాము. తుంగభద్రను గూడా ప్రారంభిస్తున్నాము. ఆయా ప్రాంతములకు [illegible] తేవడం [illegible] అభిమతము. ఉద్యోగుల [illegible] జిల్లాలలో [illegible] దక్షిణ విశాఖల గూర్చి సభ్యులు తెలిపినారు. వంశధార, నాగావళి, మరికొన్ని చిన్న స్కీముల గూర్చి మేము చెయ్య [illegible] చేయుచున్నాము."

పంచియాయకుగారు కోత తీర్మానమును ఉపసంహరించుకున్నాక ఇరిగేషను డిమాండును మొత్తముగా సభవారు అంగీకరించిరి.

సర్వీసుకమిషను క్రొత్తసభ్యుడు

డా॥ సుబ్బరాయన్ గారు, వివిధశాఖల [illegible] డిమాండుక్రింద, సర్వీసు కమిషనులో క్రొత్త సభ్యుని నియమించుటకున, న్యాయశాఖ జాయింటు సెక్రటరీని నియమించుటకు, మంత్రులకు పర్సనలు అసిస్టెంటులను, కల్లుగీతకారులను నియమించుటకు సాలీనా రూ 69300 ఖర్చునకై లోకమగ్రాంటు రూ 100 మంజూరు చేయమని ప్రతిపాదించిరి ఇందు యీ ఏడు ఖర్చు రూ 58300.

ఆనందనంబియారుగారు కోత ప్రతిపాదించుచు నాలుగోవేటు ఉద్యోగుల జీతాలు ఎక్కువ చేయమని గోల చేస్తూవుంటే వినక పెద్ద ఉద్యోగులసంఖ్యను పెంచుచున్నారని ఆక్షేపించిరి. మంత్రులకు పార్లమెంటరి కార్యదర్శులను నియమించమని చెప్పి, ఆపని చేయుటకు గుమాస్తాలను నియమించుచున్నారు. గుమాస్తాల జీతాలు రైల్వేస్వీపరుల జీతాలపాటి లేవు, అది అన్యాయంగా నుందనిరి.

పి. వెంకటేశ్వర్లుగారు కోతను బలపరచి సర్వీసు కమిషనులో నాల్గోసభ్యుడక్కరలేదు, చెరమనియు, మంత్రిగారే ఆపని చేయవచ్చునని చెప్పిరి.

ఎస్. నాగప్పగారు, గ్రాంటును తాను మంజూరుచేసేలోపల, తన సందేహాలు తీరాలనిరి. మంత్రులకు పెర్సనలు అసిస్టెంటు లెందుకనిరి. నాలుగవ జీతాలు పెంచాలనిరి.

డా॥ సుబ్బరాయన్ గారు చర్చకు బదులు చెప్పుచు, నాన్ గజెటెడు ఉద్యోగుల విషయం యీ కార్మిక ప్రతినిధులు బంపరచు విధంగా నే ఆ ఉద్యోగులు సంతసింపరనిరి. ప్రభుత్వం వారు ఆ ఉద్యోగుల యిబ్బందులుగూర్చి బాగా ఆలోచించి యిటీవలనే ఒక నిర్ణయానికి వచ్చిరనిరి. ఉద్యోగుల జీతాలు తక్కువని కమిషను ఖర్చుని జీతం ఎక్కువని నందిరాయగారనిరి. ఎవరి సమర్థతకు తగినజీతం వారికీ వ్వాలని వారి పార్టీ సిద్ధాంతం బాధ్యత గలవని యందున్న సభ్యునికి.....

అని డా॥ సుబ్బరాయన్ గారంటూ ఉండగ 5 గం॥ అయినందున స్పీకరు చర్చ నిలిపి తక్కిన గ్రాంటులన్నీ ఓటునకు పెట్టి ఆమోదింపబడినట్లు ప్రకటించెను.

ప్లేగు వ్యాప్తి

తరువాత కోయంబత్తూరులో ప్లేగునివారణకు ప్రభుత్వం ఏమి చేసిరని హమీద్ ఖాన్ గారు అడుగగా ఆరోగ్య మంత్రి మైసూరు ప్రాంత సహార్దున నన్న జిల్లాలో ప్లేగు [illegible] దనియు, ఇది ప్రతియేటా జరుగుచున్నదనియు, ఈ ఏడు గూడా వచ్చిందనిరి. కోయంబత్తూరులో 50 మందికి తగలగా 32 చనిపోయినారనియు, జబ్బును నిరోధించుటకు ప్రభుత్వం కొయితక్షణ కృషి చేయుచున్నదనిరి మైసూరు ప్రభుత్వముకు హెచ్చరించుటకు ఉత్తర్వు చేసితి మనిరి. మధురలో కలరా నివారణకు అంబ్యులెన్సు కారును పంపితిమనిరి.

తిరుచునాపల్లిలో గూడా కలరా వ్యాపించినందున నిరోధించవలెనని హమీద్ ఖాన్ గారు సూచించిరి

కుమారరాజా ముత్తయ్యచెట్టియార్ గారు కోయంబత్తూరు మున్సిపల్ ప్రాంతమునకు వెలుపల క్యాంపులు ఎందుకు పెట్టలేదనిరి.

మంత్రిగారు గౌరవ సభ్యులు చెప్పినదానిని గమనించితిమనిరి.

కార్పొరేషను ఎన్నికలు వాయిదా

కార్పొరేషను ఎన్నికలు వాయిదా వేయుటను గూర్చి చర్చించుటకు స్పీకరు అనుమతించి నందున, రజాఖానుగారు చర్చను ప్రారంభించి, ఎన్నికలు డిశెంబరులో జరుగునని ప్రభుత్వంవారు ప్రకటించిరనియు, మేయరు కొందరు సభ్యులు రాయబారం వచ్చి వాయిదా వేయుమని కోరగా పరికి అభిప్రాయం మార్పుకొనిరనిరి 12 సంవత్సరమునుండి యిపుడున్న వారే కార్పొరేషను సభ్యులుగా వున్నారు. వారింక వుండాలని కోరుట సహజం. కాని ప్రజలకు వారియందు విశ్వాస మున్నట్లు ప్రకటించాలి. ఓటరుల జాబితాలు సరిగా లేకుంటే ఆ జాబితాలోనే కొంత ఎన్నుకొనబడిన యీ సభ్యులు కూడా సరియైన ప్రతినిధులు కారన్నమాట. ఈ పద్ధతిన పరిశీలించి వచ్చిన ఓటరుల జాబితా కార్పొరేషను కాన్సిల్ [illegible] పోయింది. ఎన్నికల విషయమున [illegible] తమిళనాడు కాంగ్రెసు సంఘాలు ఏకీభావం వుండక, మదరాసు నగరం గూర్చి పోట్లాడుకొన్నందున, ఎన్నికలు వాయిదా వేసిరని పత్రికలలో పడింది. ఆడ నిజం కాకపోయిన ఓటరుల జాబితాలో [illegible] వుండాయి కదా [illegible] పాటించక వెంటనే ఎన్నికలు జరిపించుట అవసరమని రజాఖానుగారనిరి

సర్ ముత్తయ్యచెట్టిగారు 12 సంవత్సరాల కార్పొరేషను పదవులోనున్నారు. ఆ సంఘంలో నా దుటవారిలో పెద్దవారు యుద్ధంనుండి ఎన్నికలు జరుగలేదు ఓటరుల జాబితాలో చనిపోయినవారి పేర్లు ఎన్నో ఉన్నాయి కనక వాటిని సవరించుట అవసరం మంత్రిగారు వాయిదా వేయుట మంచి యుద్దేశంతోనే చేసిరని నా నమ్మకం ప్రభుత్వంవారు తప్పక ఓటరుల జాబితా సవరించాలి, ఎంత ఖర్చయినా సరే గ్రామ [illegible] ఆ మదరాసులో చేరింది అందుకని వారిని చేర్చాలి రెండు కాంగ్రెసు సంఘాలు తగవులాడుకొన్నా రనే విషయంలో నాకు జోక్యంలేదు మదరాసు నగరంలో ఎన్నికలు పార్టీ పద్ధతిలో పోటీ జరిపించరాదు అభ్యర్థులను వమ్ముగలను నియమించాలి కాంగ్రెసు పార్టీ బలం దేశంలో అధికంగానుంటే, వారే అధికసంఖ్యాకులుగ ఎన్నుకోబడవచ్చును కాని, యితర ప్రముఖులుగూడ పోటీచేయవచ్చు 6 నెలలు వాయిదా వేసినందువల్ల ప్రమాదంలేదనిరి

గుంటూరు నరసింహారావు—కమిటీ నాడు ఆంధ్ర కాంగ్రెసు సంఘాలకు యీ ఎన్నిక విషయంలో తగవులేదు. 1942 సం॥లో ప్రభుత్వంవారు ప్రజలను ఊరు వదలి పొమ్మన్నందున చాలమంది ఓటర్లు ఇండ్లువదలి [illegible] అసెంబ్లీ ఎన్నికలు విధికర ప్రాంత ఓటరుల జాబితాలో జరిపి చాల యిబ్బందికలిగినది కనుక ఓటరుల జాబితా సవరించి జరుపుట మంచిదనిరి

క ఎంగిమాళీ (మంత్రి) గారు చర్చకు బదులుచెపుతూ, రజాఖానుగారు వాయిదా కూడదంటు ఓటరుల జాబితా సరిగ లేదని, సభ్యులు 12 సం॥లుగా ఉన్నారనియు అంగీకరించిరి. వారిలో యెట్టి దోషం చూపించలేదు నగరజనాభా అధికమయితే, ప్రాతజాబితాలో నున్న కొద్దిమందితో ఎన్నిక జరపడం భావ్యం కాదు బయట పార్టీలేమి పోటాడుటలో లేదు వాయిదా వేయడానికి అని కారణాంతరాలు

ఆర్ వి స్వామినాథన్ — ఆంధ్ర మంత్రులు హైదరాబాదునుండి కొందరిని తెచ్చి నగరంలో ఓటరుల సంఖ్య హెచ్చించుటకు యత్నించుచున్నారని విన్నాం, నిజమేనా?

మంత్రిగారు స్వామినాథన్ గారు తప్పయిన దేమియు ఆనుట అనరేదు, నేవి లేదు వీలయినంత త్వరలో ఓటరుల జాబితా సవరించి, పరిపూర్ణ కార్పొరేషను సంఘం ఎన్నిక జరిపించెదము

పి వెంకటేశ్వర్లు తెనాలి గుంటూరు మునిసిపలు ఎన్నికలు కూడ వాయిదా వేస్తారా

మంత్రిగారు ఆ ప్రశ్న యిప్పుడు ఉదయించదనిరి సభ 29 తే 11 గంటలకు తిరిగి జరుగును

డిస్పోజల్సు

రీజియనల్ కమిషనర్ (డిస్పోజల్సు) సదరన్ సర్కిల్

యునైటెడ్ ఇండియా లైఫ్ బిల్డింగ్సు, ఎస్ప్లనేడ్, మద్రాసు.

వేలం అమ్మకములు

ఈ దిగువ వేలములు 1947 సం॥రం అక్టోబరు మొదటి పక్షములో జరుగును వేరువిధముగ తెలిపితే తప్ప అన్ని వేలములు ఉదయము 10 గంటలకు ప్రారంభింపబడును

నెం	తేదీ	స్థలము	స్టోర్సు.	వేలంపాటదారుని పేరు
1	8-10-47 (ఉ॥ 10 గం)	మద్రాసు హార్బరు	కాన్వాసు 60' నబ్బు—20 మిగిలిపోయిన పీక వైర్ రోపులు	మెసర్సు జక్రయ సన్సు లిమిటెడ్, మదరాసు.
2	3-10-47 (ఉ॥ 11 గం)	లైట్‌హౌస్ గోడవున్, జాఫర్ సిరంగ్ స్ట్రీట్, జి టి. మద్రాసు.	మిగిలిపోయిన టిన్, రబ్బర్ ఇనుపరేకులు కేబిల్సు	డిటో
3	3-10-47 (మ॥ 2 గం)	H Q స్టోర్స్ సబ్ ఏరియా, ఫోర్టుసెంట్ జార్జి మద్రాసు	మిగిలిపోయిన సిగ్నల్ దుస్తులు క్రమములు కొయ్యల, ఉక్కు, మూట్లు (ఏరియల్) ఫ్లాగ్ లాకర్లు	డిటో
4	8-10-47	హిందూస్థాన్ ఎయిర్‌క్రాఫ్టు లి॥ బెంగుళూరు	మిగిలిపోయిన స్పేర్ డైరక్షనల్ ఫిక్చర్సు నట్టు మీటర్సు, ప్లిమత్ కాక్ వగైరా	మెసర్సు ఫ్రాంక్ అబ్రహాం, బెంగుళూరు
5	9-10-47	ఆర్ ఎఫ్ సైట్ యెలహంకా	కాన్వాసు గిరోపాక్సు వగైరా	డిటో
6	10-10-47	408 (ఐ ఎ ఓ) [illegible]	మిగిలిపోయిన [illegible] పాకెట్ ఎక్స్ప్లో మెటల్సు, కార్బన్ ఆర్కిట్, సైనిక్ నాక స్టెడీ గార్డ్ డోర్ స్టాప్ ఫ్యూజ్ వగైరా	మెసర్సు సుప్రీం అడ్ కో, మద్రాసు
7	10-10-47 11-10-47	ఎ ఒ కాన్వాసు డిపో, బెంగుళూరు	మారు బల కాన్వాసు బుట్టలు, అన్ సర్వీసబుల్ టెక్స్‌టైల్సు, ఎం టి పార్టులు వగైరా	మెసర్సు ఫ్రాంక్ అబ్రహాం, బెంగుళూరు
8	15-10-47 16-10-47	ఎన్ ఎస్ జి సాకన్ టౌన్ డిపో, ట్యూటికొరిన్	మిగిలిపోయిన మోటార్ ఫిటింగ్ విడిభాగాలు, ఎలక్ట్రికల్, మెకానికల్, హార్డువేర్ ఆయుటములు, మెషిన్ టూల్సు, క్రేనులు, అనేకమైన ఇతర ఉపయోగమైన వస్తువులు	మెసర్సు లారీ అండ్ కో, మద్రాసు

(మనిక —1 వేలమునాటికి రెండురోజులు ముందుగా సరకులను స్థలముకద్ద తనిఖీ చేయవచ్చును

2 పూర్తి వివరములకు పైన సూచింపబడిన వేలంపాటదారులకు వ్రాయుడు

ప్రకటన

ఉద్యోగముల ఖాళీలు – 705 సివిలియన్ G T COY. RIASC మదరాసు.

ఈ యూనిటులో ఉద్యోగముల కొరకు యింతవరకు పంపిన దరఖాస్తులన్నియు రిజిస్టరు కాబడినవి. ఖాళీలు వచ్చినప్పుడు వారివారికి జాబుద్వారా తెలియపర్చబడును. ప్రస్తుతపు రిజిస్టరు పూర్తియైనది కాబట్టి యింతటినుండి దరఖాస్తులు అవసరంలేదు. ఇదివరకే రిజిస్టరు కాబడిన దరఖాస్తుదారు, అతనికి ఈ ఆఫీసునుండి జాబుచేసిననే తప్ప, తన ఉద్యోగమునుగురించి యిచ్చటికి రాగూడదు.

ఇంటెరిం రిలీఫ్ — 705 సివిలియన్ G. T. COY. RIASC. మదరాసు.

లోగడ యీ యూనిటుకు చెందిన డిశ్చార్జి చేయబడినవారికి లాకు ఇంటెరిం రిలీఫ్ అలవెన్సు చేరినది అర్హతలనుగురించి పూనా, సదరన్ కమాండ్ సి ఎం ఏ గారిని డిస్పోజల్ అర్హతలకొరకు నిరీక్షింపబడుచున్నది క్లెయిములు అర్హతలు పూనా, సదరన్ కమాండ్ సి ఎం ఏ గారికి సిఫారసుచేయబడి మంజూరు చేయబడినవారందరికీ, పూనా, సదరన్ కమాండు సి ఎం ఏ గారినుండి మాకు సమాచారము చేరినవెంటనే సాధ్యమైనంత శీఘ్రముగా తెలియజేయబడును. ఈ విషయమును గురించి యిక యే దరఖాస్తుకు జవాబు యివ్వబడదు

MAJOR,
O C, 705 CIV GPT COY
RIASC (E L DARBY
PHONE No 4333)

భారతదేశానికి బ్రిటిష్ సద్భావరాయబారం

బొంబాయి హ్యూమనిటేరియన్ లీగ్ వారిచ్చిన విందులో స్వామి అఖిలానందగారు ఉపన్యసిస్తున్నప్పటి దృశ్యం

ఇటీవల బొంబాయి చేరిన భారత బ్రిటిష సద్భావరాయబారవర్గ సభ్యులు. ఈ వర్గనాయకుడు స్వామి అఖిలానందగారు మధ్యనిలబడినారు.

ప్రపంచార్థిక వ్యవస్థ పునర్నిర్మాణం

[3 వ పేజీ కొరత]

యూరప్ రాజ్యాలతో చేర్చవచ్చు, ఆస్ట్రేలియా న్యూజిలాండ్లను యూరపుతోనుగాని, లేక ఆసియాతోగాని చేర్చవచ్చు.

ఆర్థికంగా, ఆస్ట్రేలియా ఆసియాఖండానికి చెందుతుందా యూరప్కు చెందుతుందా లేక అమెరికాకు చెందుతుందా అనే విషయంనిర్ణయించడంలో యిబ్బంది యేర్పడుతుంది. ఈ యిబ్బందిని బట్టి తూస్తే ప్రపంచఖండాల విభజన ఎంతో కృత్రిమంగా ఉన్నదో కన్పిస్తుంది.

వివిధఖండాలు, తమతమ ఆర్థికస్థితిని విడివిడిగా పునరుద్ధరించుకో ప్రయత్నించడంకంటే, విశ్వమానవ సౌభాగ్యసాధనకై, ప్రపంచఖండాలన్నీ సమైక్యభావంతో, చాలా ఆచరణయోగ్యము, సాధ్యము సమర్థనీయము అయిన విషయం.

ఉత్పత్తి, వినిమయము, రవాణా ఆర్థికవిషయాలలో ఒక ఖండానికి, మరో ఖండానికీ, సంబంధంలేకుండా ఉండడం, జాతికీ జాతికి రాష్ట్రానికి రాష్ట్రానికి సంబంధం లేకుండా ప్రత్యేకత్వం ఉండడం ఎంత పీడాకరమో, అంత పీడాకరం.

విశాల ఆర్థిక భూభాగంనుంచి యే ప్రాంతాలైనా విడిపోవాలనుకుంటే, తమ ప్రజల అభ్యుదయాన్ని సౌభాగ్యాన్ని త్యజించి కరించే అవి అలా చేయాలిసి ఉంటుంది. రేపు జరుగనున్న పారిస్ మహాసభ సాధించదలచిన నిర్దుష్ట ప్రయోజనాలేమిటో పరికించి చూచేయెడల, యూరప్, అమెరికాల ఆయవ్యయ పట్టిని తయారుచేయడం ఎందుకు అసాధ్యమైందో స్పష్టపడగలదు. తిండి, గడ్డ, కలప, యంత్రసామగ్రి, లోహాలు ఖనిజాలు యివే యిప్పుడు యూరోపుకు కావలసిన వస్తు సామగ్రి. ఈ వస్తుసామగ్రి కొనుక్కోడానికి అవసరమైన డాలర్లను నిధి అమెరికాయే. ఇది వాస్తవమే. అమెరికా మాత్రమే గాదు, కెనడా, ఆస్ట్రేలియా, అమెరికాఖండంలో కొన్ని దేశాలు, దక్షిణాఫ్రికాలు గూడా యూరోపుకు అవసరమైన పరిపతిని యివ్వగలవు ఇదికాక ఇండియా. యుద్ధకాలంలో 600 కోట్ల డాలర్లను బ్రిటనుకు అప్పుగాయిచ్చింది

అలానే ఈజిప్టుకూడా బ్రిటన్కు ఋణాన్నిచ్చింది అదిగాక డాలర్లు నట అటుంచినా, యూరపుకు కావలసిన వస్తుసామగ్రిని అందకనే సామర్థ్యం ఒక్క అమెరికాకే లేదు. యూరప్కు చాలినంత తిండి లభించాలంటే అమెరికాయే గాక, మిగతాదేశాలుగూడా సహాయపడడం అవసరం. గోధుమ, మాంసము, కెనడా, ఆస్ట్రేలియా, అర్జంటైనాలనుంచీ, టీ ఇండియానుంచీ, కాఫీ బ్రెజిల్ నుంచి పంచదార జావా క్యూబాలనుంచి యూరప్కు సరఫరాకావాలి. యూరప్కు కావలసిన గుడ్డ లభించాలంటే, ఈజిప్టు ప్రత్తి, ఆస్ట్రేలియా ఉన్ని, జపాన్ చేనేత వస్త్రాలు అవసరం.

పారిశ్రామికంగా, యూరప్ పునరుద్ధరణ ఎక్కువగా యావత్తు ప్రపంచంపైనా ఆధారపడివుంది. యూరప్ దిగుమతి చేసుకోవలసిన నూనె, అమెరికాలో లభ్యం కాదు. విదేశాలనుండే తెప్పించుకోవాలి. యూరప్ యంత్ర సామగ్రి కావాలంటున్నది. అదేవిధంగా లాటిన్ అమెరికా, ఇండియా, చైనా దేశాలుగూడా యంత్రసామగ్రి కావాలంటున్నాయి. అయితే అమెరికాలో తయారయ్యే యీ యంత్రసామగ్రిని వివిధ ఖండాలమధ్య ఎలా కేటాయించడం. అవసరాలనుబట్టి ప్రాధాన్యతనుబట్టి యీ కేటాయింపు చేసే పద్ధతి అమలులోకి వస్తుంటా ప్రపంచ ఆర్థికస్థితిని దృష్టి యందుంచుకుంటూ, యూరప్కు కావలసిన వేమిటో, అమెరికా సరఫరా చేయగల వేమిటో పట్టీ తయారుచేయాలి. మార్షల్ ప్రణాళికను జయప్రదంగా అమలు జరపడానికి జరిగే కృషిలో, రష్యా, తదాశ్రితరాజ్యాలు తమ సహకారాన్ని ఖచ్చితంగా నిరాకరించేయెడల యీవిధంగా చేయడం మరింత ఆవశ్యకము. అయితే అంతర్జాతీయంగా యీ ఆర్థిక స్థితిగతుల పరిశీలన కార్యక్రమ నిర్వహణ కు క్రొత్తగా మరో సంస్థ యేర్పాటు చేయవచ్చు. అయితే, మార్షల్ ప్రణాళిక ఆచరణలోకి వచ్చేముందుగానే యిది జరగాలి. ఈ కార్యనిర్వహణకు ఐక్యరాజ్య సమితిని ఎందుకు ఉపయోగించుకోగూడదు అవసరంలో ఆశీకల్పిత సమస్యల నెదుర్కోవలసివస్తుంది. ఈ సమస్యలను సక్రమంగా ఎదుర్కోవడానికి తగినంతో అధికారము, ప్రతిపత్తి యివన్నీ కలిగినసంస్థ ఉండాలి ఇవన్నీ ఐక్యరాజ్యసమితికి ఉన్నాయి.

200 కోట్ల ప్రజానీకానికి సౌభాగ్యాన్ని చేకూర్చడమే యిప్పుడు, పెద్ద సమస్య. ఈ సమస్యాపరిష్కారణలో, ఐక్యరాజ్య సమితిని వినియోగించుకోకపోతే, దుర్గతి మాతాం. ఐక్యరాజ్య సమితిని వినియోగించుకోకున్నా, సమితికి తగిన శక్తి, స్తోమతము లేదా సంపత్తి పెరుగుటకు అవకాశమివ్వనట్లు రమాతాం.

ద్విజాతి సిద్ధాంతం
బలపర్చడం పొరబాటైనది
ఒరిస్సా లీగునాయకుని ప్రకటన

కటకము, సెప్టెంబరు 25 "పాకిస్థాను ఉద్యమమునకు తోడ్పడుట గొప్పతప్పని యిప్పుడు ఇండియన్ యూనియనందలి ముస్లిములు గ్రహించినారు" అని ఒరిస్సా అసెంబ్లీ ముస్లింలీగ్ పార్టీ నాయకుడు లతీఫుర్ రహమాన్గారు ఒక ప్రకటనలో చెప్పుచున్నారు రెండుజాతుల సిద్ధాంతమును మరచిపోయి భారతయూనియనుకు విధేయులుగా నుండవలెనని ఆయన ముస్లిం సోదరులను ఉద్బోధించుచున్నాడు

"గతసంవత్సరము ప్రత్యక్ష చర్యకు గడంగి ఉద్యమమునందిమిడియున్న అర్థమును మన బెంగాలునాయకులు గ్రహింపజాలకపోయిరి మనకొసంగిన వాగ్దానములను వారు మరచిపోయిరి దొంగ వ్యూహమునకు ప్రేరేపింపబడినప్పుడు ఇస్లామ్ మతధర్మముకు సహనభావమును వారు దూరకుండా చేతులోనున్న అధికారాహంకారముచేత కలకత్తా, నవఖాలీలలో ప్రతీకారము గావింపగడంగిరి ఫలితము యావద్భారతదేశములోను మతకల్లోల ప్రజ్వలనం ముస్లిమ్ మెజారిటీ ప్రాంతములందంతట మతావేశ పరవశులై దూరదృష్టి కనబరచకుండా మత కల్లోలజ్వాలలను ప్రజ్వలింపజేసిరి మహమ్మదీయేతరులకు విశ్వాసము కలిగించుటకు బదులు అన్యథా చేసిరి పాకిస్థాను ఉద్యమ ప్రారంభకులు మైనారిటీల కిచ్చిన వాగ్దానము మరచిపోయిరి సత్యోపకారకత్వమున వారు బహిరంగముగా గడిచిన్న చర్యలు మహమ్మదీయేతర మైనారిటీలను భయభ్రాంతులను గావించెను మైనారిటీలకు హామీతో విభజన కావలెనని పాకిస్థానులోని మైనారిటీలకు హామీతో ఓ యూనియను వుండవలెనని హిందువులు కోరిరి వందేమాతరము, సమష్టి నియోజక వర్గములు మున్నగు వానిని ప్రతిఘటించి మనము పోండి తిని ఇప్పుడు మనము వానిని శిరసావహించుచున్నాము మన పాకిస్థాను నాయకులు ఉన్మత్తమున కల్లోల జ్వాలలను ప్రజ్వలింపజేయుచున్నారు వారి ప్రకటనలు మనకు నిష్ప్రయోజనము వారి ప్రకటనలవల్ల హిందూజనసామాన్యమునకు ప్రతీకారము గావించుభావము కలుగుచున్నది ఎంత గొప్పదని సాధించితిమి? కాను మహాప్రమాదము గావించెనని మనలో ప్రతివాదు తలచుచున్నాడు. ఏవ ప్రతిక్రియ యేమి? రెండు రాజ్యములు యిప్పుడు ఏకమై ఒకే కేంద్రమును స్థాపించుటయే ప్రతిక్రియ. ఇట్లు కానియెడల వాతావరణములో కంభించియున్న మతావేశము తప్పక బ్రద్దలై ఉభయులను నాశనముచేయును; ఉభయులు స్వాతంత్ర్యమును గోల్పోవుటకు కారణభూతమగును. రెండుజాతుల సిద్ధాంతమును యిప్పుడు మరచిపోవలెననియు, భారత యూనియను యెడల వినయవిధేయతలతో మెలంగవలెనని భారతయూనియనునందలి నా మహమ్మదీయ మిత్రులను కోరుచున్నాను. ఎందువల్లనగా కోటను దాటునట్లు కబురులు చెప్పినను పాకిస్థానీయులు మన రక్షణకై యేమియు చేయజాలరు. రక్షణకై మనము వారిపై ఆశపెట్టుకొనట నిష్ప్రయోజనము అని లతీఫుర్ రహమాన్గారు చెప్పుచున్నారు. (అ. ప్రె.)

మదరాసు ధరలు

మదరాసు, సెప్టెంబరు 27:

బంగారు–వెండి: నేటి మధ్యాహ్నం 1 గంటకు వరకు 1 కి ... [illegible]

... 73 8–0 ... [illegible]

110 0–0 ... 1.3 8.0. ... [illegible]

... 100–8 (...) 188 0–0 [illegible]

... 1–11–8 [illegible]

వార ఫలాలు

శ్రీ రావినూతల ఆంజనేయులు

[లగ్నఫలములను జన్మలగ్న, చంద్ర (గోచార) లగ్నములననుసరించి గ్రహించునది. దశాభుక్తుల ననుసరించి ఫలితములు మారవచ్చును. కాన వరకు ప్రమాణములుగ నెంచరాదు.]

సెప్టెంబరు 28 వ తేదీ మొదలు అక్టోబరు 4 వ తేదీ వరకు

గ్రహస్థితి

రవి, శుక్రులు (కన్య) కుజకేతులు (కటకం) బుధుడు (తుల) గురువు (వృశ్చికం), రాహువు (వృషభం) చంద్రుడు (కుంభ మీన మేష వృషభాల్లో) 28 శుక్ర వరుణ (కలయిక) 29 ఇంద్ర బుధ గురు చంద్ర కుజచంద్ర (కోణం) 30 పూర్ణిమ 1 శని చంద్ర (కోణం) 2 బుధకుజ (కేంద్రం) బుధచంద్ర (సమసప్తకం) 3 శనిచంద్ర (కేంద్రం) 4 గురుచంద్ర (సమసప్తకం) రవివరుణ (కలయిక).

ధరలు

ప్రత్తి(జారిల్లా) నూలూ–వస్త్రాలూ

ఈ వారంలో కూడా ముఖ్య గ్రహము దీపం యుండడంవల్ల ధర హెచ్చు సూచనలు లేవు స్పెక్యులేషన్ మానడం మంచిది వారాంతంలో ఎక్కువగా తగ్గే సూచనలున్నవి

వెండి–బంగారాలు

1 వరకు వ్యాపారం చురుకుగా యుంటుంది

వాటాలు

ఈ వారాంతంలో నుండీ ఆగుతుంది గమనించి రంగులూ, రబ్బరూ, డెప్యర్లూ శ్రద్ధగా కొనడంగానీ అమ్మడంగాని భర్తీచేయడంగాని మంచిది

ధాన్యములు–ఆహారవస్తువులు

పొట్టు ధాన్యములు స్వల్పంగా హెచ్చుతవి నూనెలూ, వేరుశనగ ఆవిశలు కూడా చురుకుగా యుంటవి పసుపూ, గడ్డినులూ కొంచం తగ్గవచ్చు

లగ్న ఫలాలు

మేషం (అశ్విని, భరణి, కృత్తిక 1 పాదం)

ఈ వారంలో శ్రమతో కూడి యున్నా పైనబడిన అనేక కార్యభారాలు నెరవేర్చ కలుగుతారు ధనార్జన ప్రయత్నాలు సుముఖంగా యుంటవి ఆరోగ్యంమాత్రం తృప్తికరంగా యుండదు 28, 29 మధ్యాహ్నాంవరకూ ముఖ్య పరిష్కారాలకూ 2, 3 ల్లో ప్రయాణానికీ అనుకూల కలదు దానికీ మేలు 30, 1 తేదీల్లో ఆర్థికపరిస్థితులూ పరిష్కారాల్లో అత్యంతజాగ్రత్త అవసరం

వృషభం (కృత్తిక 2, 3, 4, రోహిణి మృగశిర 1 2 పాదాలు)

ఈ వారంలో పరిస్థితులు గతవారంలో కన్నా ఎంతో ప్రోత్సాహకరంగా యుంటవి సందేహాలు తొలగడంవల్లా విశ్వాసవంతులు మిత్రుల సహాయంతో వృత్తి ఉద్యోగాల్లో ముందుకు పోగలుగుతారు 1 మధ్యాహ్నంవరకు ముఖ్య పరిష్కారాలూ ప్రయాణం లాభకరం 2, 3 ల్లో ఆరోగ్యభంగం, మీ ప్రయత్నాల్లో నిరాశ అగపడుతుంది కాని వారాంతంలో సర్దుబాటు కాగలవు ఆప్తులతో విలాస విహారాలలో ఎక్కువకాలం గడపుతారు

మిథునం (మృగశిర 3, 4 పాదాలు, ఆర్ద్ర, పునర్వసు 1,2,3 పాదాలు)

ఈవారంలో మీ కుటుంబ ఆర్థిక వ్యవహారాల్లో ఇతరులు జోక్యం కలిగించుకొని చిక్కులు పెట్ట ప్రయత్నాలు చేస్తారు. మంచిమాటలతో వారిని దూరంగా యుంచేటట్లు చూడండి. ఉద్యోగ నౌకరులు సాక్షిగా వవర కలవు. ఆరోగ్యంకూడా గత వారంలోకన్న కొంత మేలుగానే యుంటుంది. 29 మధ్యాహ్నంనుండి 3 సాయంత్రంవరకూ, పరిష్కారాలూ, ప్రయాణం, నూతనయత్నం లాభకరంగా యుండగలవు. 4 కండ్లమంట, కలహం.

కర్కాటకం (పునర్వసు 4, పుష్యమి, ఆశ్లేష)

ఈవారంలో 1 సాయంత్రంవరకూ మీ వృత్తి ఉద్యోగాల్లో శ్రద్ధ, జాగ్రత్త అవసరం. ఇతరుల పొరపాటువల్ల మీ కార్యక్రమానికి ఆటంకాలు ఎక్కువగా యుంటవి మీ బలహీనాన్ని గుర్తించి మోసంచేసే వారుకూడా యుంటారు. కాని గమనించనట్లే మీ పనులు మీరు చూచుకొనండి. వారాంతంలో ప్రయాణ పరిష్కారాలు లాభకరం, 3 శుభవార్త 4 మిత్రసమాగమం తృప్తి.

సింహం (మఖ, పుబ్బ, ఉత్తర 1వ పాదం)

ఈ వారంలో సమాజిక సాంఘిక వ్యవహారాల్లో పరిస్థితులు గమనించడం అవసరం. నిన్నటివరకూ మీ మాటను ఎవరు చెప్పకుండా అనుసరించుచూ యుండిన వారు నేడు ప్రతికక్ష్యలోటలో చేరడం చూడగలుగుతారు. అలాగే మీలో ఎదటి ... [illegible] కలుగుతుంది రాజకీయ దుర్లో ఈ సార్వ్యులు యెక్కువగా అగుపడుతవి. కుటుంబంలో ఖర్చులకు తగు ఆదాయం అగపడుతుంది. 28, 29 ప్రయాణాలకీ 4 పరిష్కారాలకూ అనుకూలం, 30 శుభవార్త

కన్య (ఉత్తర 2, 3, 4 పాదాలు హస్త చిత్త 1, 2 పాదాలు)

ఈ వారంలో పరిస్థితులు గత వారంలో కన్నా మేలుగా యుంటవి. కుటుంబవ్యవహారాలూ, ఆర్థిక పరిస్థితులూ, చక్కబేసికోగలుగుతారు. సంప్రదాయముల్లోమాత్రం కొంత నెమ్మదివహించడం అవసరం. త్వరగా ఏదీ తూచిరాదు, ప్రయాణావశ్యకత ఎక్కువగా యుంటుంది. 30, 1 పరిష్కారాలకూ 2, 3 ప్రయాణాలకీ, ముఖ్యులను కలవడానికీ, అనుకూలం, వారాంతంలో స్వప్నదోషం, ఆరోగ్యభంగం, శ్రమ.

తుల (చిత్త 3, 4 పాదాలు, స్వాతి, విశాఖ, 1,2,3 పాదాలు)

ఈవారంలో గ్రహస్థితి ఎన్నో అనుకూలమైన మార్పులను సూచిస్తుంది వృత్తి ఉద్యోగాలలో పొరపాట్లు సర్దుబాటు అవుతవి. ఆకారణంగా మీపై అపనిందవేసి ప్రచారంచేసినవారు ఉన్నారు. వారి బాధతొలగిపోతుంది. భూములు కొనడానికీ, ఇల్లుకట్టడానికీ, అనుకూల పరిస్థితులు కలుగుతవి కోర్టువ్యవహారాలుకూడా విజయంగా తీర్పొందుతవి 29 మధ్యాహ్నం మొదలు 3 సాయంత్రంవరకూ పరిష్కారాలూ ప్రయాణం లాభకరం, అప్తులను కలవడ, విందువినోదాలూ జరుగుతవి.

వృశ్చికం (విశాఖ 4 పాదం, అనూరాధ, జ్యేష్ఠ)

ఈవారంలో 1 సాయంత్రం వరకూ మీ వ్యాపార ఉద్యమాలు మెల్లగా సాగుతవి 2, 3, 4 ల్లో కాని పరిష్కారాలూ ప్రయాణం తలపెట్టవద్దు ఇంతవరకూ ఇతరులకు మీపై ఉన్న అనాదరణ తొలగిపోతుంది కుటుంబపరిస్థితులు కూడా మేలుగా అగుపడడంవలన మనశ్శాంతి కలుగుతుంది ఆరోగ్యంకూడా మేలుగాయుంటుంది 2 శుభవార్త 4 ఆప్త సమాగమం.

ధనుస్సు (మూల, పూర్వాషాఢ, ఉత్తరాషాఢ 1 పాదం)

అష్టమంలో క్రూర బలం అరిష్టాన్ని సూచిస్తుంది కాని గురు వీక్షణం ప్రమాదాలకు అవకాశం ఇవ్వదు

ఈ వారంలో పూర్వాషాఢ నక్షత్రం వారి–వారి ఆరోగ్య విషయంలో కాని–కుటుంబ ఆర్థిక పరిస్థితులను కాని – అత్యంత జాగ్రత్తతో చూచుకోవడం అవసరం మనశ్శాంతి యుండదు. మీరు ఇతరులకు ఉపకరించడమే కాని, ఇతరులకు మీజోలి పట్టదు వారాంతంలో ప్రయాణ పరిష్కారాలు జరుపుకోండి 3 శుభవార్త

మకరం (ఉత్తరాషాఢ, 2,3,4 పాదాలు శ్రవణం, ధనిష్ఠ 1, 2 పాదాలు)

వారంలో ప్రథమంలో మీ వృత్తి ఉద్యమాలు కొంత ప్రోత్సాహకరంగా యుంటవి కాని 1 సాయంత్రంనుండి అడుగడుగునా ఆటంకాలు కలుగడంవల్ల ముందుకు పోలేరు ఒకవేళ పట్టుదల లేక ఏదిచేసినా ఫలితం అగపడదు దేహసౌఖ్యంకూడా కొంత తగ్గుతుంది ఆరోగ్యాన్ని గమనించి ఉద్యోగ నౌకరీల్లో శ్రమపడడం అవసరం, 30–1 పరిష్కారాలకు అనుకూలం ప్రయాణం జరుగుతుంది

కుంభం (ధనిష్ఠ 3, 4 పాదాలు శతభిష, పూర్వాభాద్ర 1, 2, 3, పాదాలు)

ఈవారంలో గ్రహబలం అనుకూలంగా యుండడంవల్ల నిర్భీతిగా మీ వ్యవహారాలను చూచుకొనుటకు అవకాశాలు కలుగుతవి మిమ్ములనుగురించి దుష్ప్రచారం చేసేవారు తొలగిపోతారు సారస్వతశ్రమ ఫలితానికి వస్తుంది. వృత్తి ఉద్యమాలలో ముఖ్య కార్యక్రమం తృప్తికరంగా నడుస్తుంది. 2, 3 పరిష్కారాలకు అనుకూలం. ప్రయాణం జరుగుతుంది.

మీనం (పూర్వాభాద్ర, 4 వ పాదం, ఉత్తరభాద్ర, రేవతి)

ఈ వారంలో పరిస్థితులు ఇంచుమించు గత వారంలో లాగే యుంటవి. ఒక ప్రయత్నం ఆరంభించిన తరువాత మీ ఆలోచనలు తలక్రిందులై విఫలం అయిపోతూయున్నా (పట్టుదలచే పరిస్థితులు యున్నా చూస్తూ) ఊరకుంటారు. మీ ఆత్మవిశ్వాసాన్ని అభివృద్ధిచేసికోవడం మంచిది. ... గృహస్థుల్లో పెట్టుబడి సందేహాన్ని కలిగిస్తుంది. బిడ్డల ఆరోగ్యం తృప్తికరంగా యుండదు. 3, 4 పరిష్కారాలకూ 30, 1 ప్రయాణానికీ అనుకూలం

Edited, Printed & Published by
S. Sambhu Prasad, at the Andhra Patrika
Press, No 7. Thambu Chetty St. Madras